



గుంటూరు : మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు, ఇండస్ట్రియల్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, లెదర్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, క్రిస్టియన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ, టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు తదితరులు



బాపట్ల : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ టీడీపీ నేతలు

అమ్మాయిలే కావాలి

దత్తతకు పెరుగుతోన్న డిమాండ్

- ముగ్గురే పిల్లలు.. పదుల సంఖ్యలో దరఖాస్తులు
- దత్తతకోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తోన్న జంటలు
- అనాథ శరణాలయాల్లో అనేక మంది ఉన్నా ప్రహసనంలా ప్రక్రియ





అమ్మా నాన్న.. అన్న పిలుపు కోసం. అదీ అమ్మాయిలతోనే అనిపించుకోవాలనుకునే వారు రోజురోజుకు ఎక్కువ అవుతున్నారు. గతంలో అబ్బాయిలు కావాలని ఎదురుచూసేవారు. సంతానంలో అమ్మాయి ఉన్నా అబ్బాయి పుట్టేవరకు బిడ్డలను కనేవారు. ఇక సంతానం కలగని వారు దత్తతలో అబ్బాయిలకే ప్రాధాన్యం ఇచ్చే వారు. వరుసగా అమ్మాయిలు జన్మిస్తున్నా తప్పనిసరి పరిస్థితుల్లో అబ్బాయిలను దత్తత తీసుకునేందుకు ఆసక్తి చూపేవారు. అయితే కాలంతో పాటు తల్లిదండ్రుల్లోనూ మార్పులు వచ్చాయి. గత కొంతకాలంగా సంతానంగా లేదంటే దత్తత విషయంలోనూ అమ్మాయిలే కావాలంటున్నారు. ప్రేమ, ఆప్యాయతలు పంచే విషయంలో ఆడపిల్లలే మెరుగని, అలాగే వివాహం అనంతరం ఆడపిల్ల వైపు నుంచి ఉండే బంధుత్వం మరింత బలంగా ఉంటుందని అనేకమంది అభిప్రాయం. అందుకే ఎక్కువ మంది దత్తత విషయంలో ఆడపిల్లల వైపే ఆసక్తి చూపుతున్నారు. ఇక దత్తత ఓ ప్రహసనంలా మారడంతో తల్లిదండ్రులు లేక పిల్లలు, ఆ పిల్లలను తమ వద్దకు వచ్చే మార్గం లేక తల్లిదండ్రులు మోడులా మిగిలిపోతున్నారు.

సులభతరం చేయాలి

పిల్లల దత్తతను సులభతరం చేయాలని అమికస్‌క్యూరిగా వ్యవహరిస్తున్న సీనియర్ న్యాయవాది పీ శ్రీరఘురాం ఇటీవల హైకోర్టుకు నివేదించారు. దత్తత ప్రక్రియ జటిలం అవ్వడంతో పిల్లలు కావాలనుకునేవారు చట్ట వ్యతిరేక మార్గాలను ఆశ్రయిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో దత్తత ప్రక్రియను సులభతరం చేయాలని ఆయన సూచించారు. కోర్టు ముందు ఉన్న అనేక శిశు విక్రయ కేసుల్లో తల్లి, లేదా తండ్రి అనుమతితోనే జరిగిందని, అయినా దత్తత తీసుకున్న వారు కోర్టు మెట్లు ఎక్కుతున్నారన్నారు. శిశువులను విక్రయించిన తర్వాత అనేక మంది తమ పిల్లలు అదృశ్యమయ్యారని ఫిర్యాదు చేస్తున్నారని వీటిని అరికట్టేందుకు దత్తత సులభతరం చేయాలన్నారు.



ఆశలు అడియాసలు..

భగవంతుడు పిల్లలను ఇవ్వకుండా చిన్న చూపు చూస్తే.. నియమాలు, నిబంధనలు పేరుతో దతత్త ప్రక్రియ ప్రహసంగా మారి అమ్మ, నాన్న పిలుపులకు దూరం చేస్తుంది. అనాథ పిల్లలకు అమ్మ, నాన్న అవుతామన్నా దత్తత నిబంధ నలు వారిని అనేక ఇబ్బందులు పెడుతున్నాయి. చట్టబద్ధంగా పిల్లలను పొందాలనుకునే జంటల ఆశలు అడియాసలుగా మిగిలిపోతున్నాయి. ప్రవాసనంలా మారిన దత్తత ప్రక్రియ ఇందుకు ఒక కారణం. అందుబాటులో పిల్లలు లేకపోవడంతో అనేక మంది దత్తత కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు.



గుంటూరు(తూర్పు), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వైవాహిక జీవిత బంధం మరింత బలోపేతం కావడానికి తొలి అడుగు పిల్లలు. మాతృత్వ మాధుర్యాన్ని అనుభవించాలని ప్రతి తల్లికి.. భుజాలపై మోస్తూ గుండెలపై ఆడించుకోవాలని ప్రతి తండ్రికి ఆశ ఉంటుంది. ఆ అల్లర్లను భరించాలని, పిల్లలను పెద్ద చేసి సమాజంలో మంచి పౌరుడుగా తీర్చి దిద్దాలని ప్రతి తల్లి తండ్రి కలలు కంటారు. అందుకే సంతానం కోసం ప్రతి జంట తహతహలాడుతుంటోంది. అయితే గతంలో సంతానం విషయంలో అబ్బాయిలు ఉండాలని తల్లిదండ్రులు భావించేవారు. అబ్బాయిల కోసం ఎదురుచూసేవారు. అమ్మాయిలు ఎంతమంది ఉన్నా ఒక్క మగ నలుసు పుట్టాలని కోరుకునేవారు. సంతాన భాగ్యానికి నోచుకోలేని జంటలు అనాథ పిల్లలను దత్తత తీసుకునే క్రమంలోనూ అబ్బాయిల వైపే మొగ్గు చూపేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి కనుమరుగైంది. అబ్బాయిల కంటే అమ్మాయిలు సంతానంగా ఉండాలని కోరుకుంటున్నారు. దత్తత తీసుకునే విషయంలో అమ్మాయిల కోసం దరఖాస్తు చేసుకునే వారే ఎక్కువ అవుతున్నారు. అమ్మాయి చేత అమ్మ, నాన్న అని పిలిపించుకోవాలని కలలుగంటున్నారు.

పిల్లల కోసం తహతహ..

ఇక పిల్లలు పుట్టరు అనుకునే వారే దత్తత తీసుకుంటారని చాలామంది అనుకుంటారు. కానీ వీరితో పాటు అనాథ పిల్లలను పెంచాలనుకునేవారు. పిల్లలు ఉన్నా కానీ మరొకరిని పెంచే శక్తి ఉన్నవారు. పిల్లలను కనడం ఇష్టం లేనివారు, జన్యుపరమైన లోపాలతో బాధపడు తున్నవారు. వివిధ కారణాల వల్ల పిల్లలను మధ్యలో కోల్పోయిన వారు, అండగా ఉంటారని 15-18 వయస్సు కలిగిన పిల్లలు కావాలనుకునేవారు, అందరూ మగపిల్లలు ఉన్నచోట ఆడపిల్ల కావాలని, ఆడపిల్లలు ఉన్నచోట మగపిల్లలు కావాలని.. ఇలా అనేక రకాల కారణాలతో పిల్లలను దత్తత తీసుకుంటున్నారు. అందుకే జిల్లాల్లో దత్తత దరఖాస్తులు వందల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి గాక రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరిగా పూర్తి చేయక వివ రాలు నమోదు కానివారు, అసలు ఎక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలో తెలియని జంటలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి సంఖ్యతో పోల్చుకుంటే వీటి సంఖ్య రెట్టింపు అవుతుంది. గతంలో బంధువుల పిల్లలను దత్తత తీసుకునే సంప్రదాయం ఉండేది. కానీ వారి పెంపకంలో పూర్తి అధికారాలు తమతో పాటు బంధువులకు కూడా ఉంటున్నాయి. దీంతో తల్లిదండ్రుల బాధ్యతను పూర్తిగా ఆ స్వాదించలేక బయటి పిల్లలను దత్తత తీసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

దరఖాస్తులు పెండింగ్..

ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి 2021- 2022 ఏడాదికి 48, 2022-23లో 40, 2023-24లో 43 జంటలు (మిగతా 6వ పేజీలో)

ఇక నిఘా పక్కా

- ప్రధాన కూడళ్లన్నీ నిఘా నేత్రం కిందకి
- నేడు డీజీపీచే కమాండ్ కంట్రోల్‌రూం ప్రారంభం
- చీరాలలో ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ తుషార్‌డూడీ




డీజీపీ పర్యటన నేపథ్యంలో చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్‌డూడీ, డీఎస్పీ మొయిన్, సీఐలు శ్రీనివాసరావు, నాగభూషణం

చీరాలటౌన్, బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణ.. నేరాల సమయంలో దోషుల గుర్తింపునకు సీసీ కెమెరాలు కీలకంగా మారాయి. ఈ క్రమంలో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. వాటి పర్యవేక్షణకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేసింది. సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షించాలని జిల్లా పోలీస్‌శాఖ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న సీసీ కెమెరాలకు తోడు మరో 4,000 వరకు అమర్చాలని ప్రతిపాదనలు రూపొందించి ఆ దిశగా పోలీస్ విభాగం అడుగులేస్తోంది. చీరాలతో పాటు వాడరేవు సముద్ర తీరం మొత్తాన్ని సీసీ కెమెరాలో నిఘాలోకి పోలీసులు తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తి చేయడమే కాకుండా కమాండ్ కంట్రోల్ రూంను చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేశారు. శుక్రవారం చీరాల, కారంచేడుల్లో డీజీపీ ద్వారకా తిరుమలరావు పర్యటించనున్నారు. ఈ క్రమంలో చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు రానున్న డీజీపీ తొలుత అక్కడ ఖాకీల పనితీరును పరిశీలిస్తారు. అనంతరం స్టేషన్ రెండో అంతస్తులో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించనున్నారు. తర్వాత కారంచేడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించనున్న డీజీపీ అక్కడ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను ఉపయోగంలోకి తేనున్నారు. ఈ క్రమంలో గురువారం ఎస్పీ తుషార్‌డూడీ చీరాలలో డీజీపీ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఎండీ మొయిన్, వన్‌టౌన్ సీఐ శ్రీనివాసరావు, టూటౌన్ సీఐ నాగభూషణం, ఎస్‌బీ సీఐ నారాయణ, ఎస్‌ఐలు కమలాకర్, రాజ్యలక్ష్మి ఉన్నారు.

ప్రోత్సాహకాలేవి?

- పది విద్యార్థులపై జడ్పీ చిన్నచూపు
- పరీక్షలు సమీపిస్తున్నా అధికారుల నిర్లక్ష్యం
- విద్యార్థులకు అందని విద్యాజ్యోతి.. అల్పాహారం
- నిధులు కేటాయించని జిల్లా పరిషత్ పాలకవర్గం
- పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు.. విద్యార్థుల ఆకలి కేకలు
- ప్రతీ ఏటా ఈ పాటికి పాఠశాలల్లో మెటీరియల్ పంపిణీ

- ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలి. 100 రోజుల ప్రణాళిక ప్రకారం విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఎక్కడా అలసత్వం వద్దు... అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.
- పాఠశాలల్లో ఇటీవల ముగిసిన ఎఫ్‌ఏ -1, 2 పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించారు. వారిని ఉపాధ్యా యులు దత్తత తీసుకుని చదివించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.



తెనాలి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పదిలో మెరుగైన ఫలితాల కోసం.. అటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించింది. ఇటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు చర్యలకు ఉపక్రమించారు. అయితే జిల్లాపరిషత్‌లో మాత్రం స్పందన లేదు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నా పాలకవర్గం కానీ, అధికారులు కానీ విద్యార్థులకు అందించాల్సిన ప్రోత్సాహకాల గురించి పట్టించుకోవడంలేదు. ప్రతీ ఏటా ఈ పాటికి విద్యార్థులకు మెటీరియల్‌తో పాటు ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు బలవర్ధమైన అల్పాహారాన్ని అందించేవారు. అయితే వీటికి సంబంధించి ఇంతవరకు జడ్పీ నిధులు కేటాయించలేదు. పరీక్షలకు ఇంకా 52 రోజులే సమయం ఉంది. పరీక్షలకు మూడు నెలలకు ముందుగా జడ్పీ అందించే విద్యాజ్యోతి మెటీరియల్ ఇంకా సిద్ధమే కాలేదు. పాఠశాలల వారీగా అందించాల్సిన అల్పాహారం పంపిణీ చేయడంలేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థుల్లో నిస్పృహ, నిస్తేజం నెలకొన్నాయి. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే సొంతగా విద్యార్థులకు అల్పాహారం అందిస్తుంటే, మరికొన్నిచోట్ల దాతల సహకారంతో అందిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరానికి అల్పాహారం, విద్యాజ్యోతి మెటీరియల్ అందకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లోనూ ఆందోళన నెలకొంది. జిల్లాల పునర్విభజనతో గుంటూరు జిల్లా గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలుగా విడిపోయినా, జడ్పీ మాత్రం ఇంకా ఉమ్మడి జిల్లా పరిధిలోనే కొనసాగుతోంది. అంటే గుంటూరులో ఉన్న జడ్పీ నుంచే మెటీరియల్, అల్పాహారానికి సంబంధించిన నిధులు మూడు జిల్లాలకు అందాలి. కానీ విభజన పాపంలా మారిందో, నిధుల లేమి కారణాలో తెలియదు కానీ పది విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోంది. గుంటూరు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 11,092 మంది ఉంటే, బాపట్ల, పల్నాడు జిల్లాలో మరో 28,202 మంది (మిగతా 6వ పేజీలో)

తల్లిదండ్రులపై భారం

పదోతరగతి చదువుతున్న చిన్నారులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపకరించే విద్యాజ్యోతి పేరుతో మెటీరియల్‌ను జిల్లా పరిషత్ ప్రతి సంవత్సరం అందించడం ఆనవాయితీ. అయితే ఈ మెటీరియల్‌ను పరీక్షలకు కనీసం మూడు నెలల ముందు అందించేవారు. మొదటి నుంచి ఈ మెటీరియల్‌ను విద్యా సంవత్సరం ప్రారంభంలో కానీ, కనీసం మధ్యలో ఎఫ్‌ఏ పరీక్షలు జరిగేటప్పుడైనా అందించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు. అయితే ఈ విద్యా సంవత్సరానికైతే మరీ దారుణంగా పరీక్షలకు 52 రోజుల గడువు ఉన్నా మెటీరియల్ జాడలేదు. దీంతో విద్యార్థులు మార్కెట్‌లో దొరికే గైడ్‌లు కొనుగోలు చేసి వాటి ఆధారంగా పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఏడు సబ్జెక్టులకు సంబంధించి గైడ్ల కొనుగోలుకు రూ.1000 నుంచి రూ.1500 వరకు తల్లిదండ్రులపై అదనపు భారం పడుతోంది. అదే జడ్పీ నుంచి విద్యాజ్యోతి మెటీరియల్ అంది ఉంటే ఈ భారం పడేదికాదు.



సర్వే.. సతమతం

- రెవెన్యూ సదస్సుల్లో వేల సంఖ్యలో అర్జీలు
- మండలానికి ఓ గ్రామంలో రీ సర్వే మొదలు
- రెవెన్యూ, సర్వే విభాగాలను వెంటాడుతున్న సిబ్బంది కొరత

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ఐదేళ్ల వైసీపీ పాలనలో చోటుచేసుకున్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తున్నది. ఈ క్రమంలో ఒకవైపు సిబ్బంది కొరత.. మరోవైపు పనుల ఒత్తిడితో రెవెన్యూ, సర్వే యంత్రాంగం సతమవతమవుతోంది. గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలని ఉన్నతాధికారుల ఒత్తిళ్లు, రెగ్యులర్‌గా ప్రజాసమస్యల వేదికలో వచ్చే అర్జీలు, ఈనాం భూముల చిక్కులు, బ్లాక్ రికార్డు సమస్యలు ఇవి మరో ఎత్తు. ఇక సాంకేతికంగా ల్యాప్ టాప్‌లు కూడా సరిపడా లేకపోవడం, రోవర్స్ పనిచేయకపోవడం కూడా రీసర్వే ఘట్టానికి ప్రతిబంధకాలుగా మారాయి. ఒకేసారి సమాం తరంగా ఇన్ని పనులు చేయాల్సి రావడంతో దేని విషయంలో శ్రద్ధ పెట్టలేకపోతున్నామన్నది రెవెన్యూ, రీ సర్వే సిబ్బంది వాదన. గత ప్రభు త్వంలో రీసర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించారు. దీనికి కొనసాగింపుగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ఇటీవలే ప్రభుత్వం పూర్తి చేసింది. రీసర్వే గ్రామాల్లో వచ్చిన అభ్యంతరాల పరిష్కారం ఓ కొలిక్కి రాగా, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల విషయంలో కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. ఇవి జరుగు తుండగానే మండలానికి ఓ గ్రామం చొప్పున ఎంపిక చేసి రీ సర్వేకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒకేసారి వేల సంఖ్యలో రెవెన్యూ అర్జీలను పరిష్కరించాల్సి రావడం, రెగ్యులర్‌గా కార్యాలయాల్లో ఉండే పనులు ఇవన్నీ ఒకేసారి మీద పడడంతో సర్వే సిబ్బంది ఒకేసారి ఇన్ని పనులా అని వాపోతున్నారు. గ్రామసభల్లో వచ్చిన 4,115 అర్జీల్లో 700 అర్జీలకు సంబంధించి ఇంకా రెవెన్యూ విభాగం కసరత్తు చేస్తూనే ఉంది. రెవెన్యూ సదస్సుల్లో భాగంగా వచ్చిన 5,900 అర్జీల్లో కొలిక్కి వచ్చి నవి సగమే. ఇవి జరుగుతుండగానే ఈ నెల 20 నుంచి మండలానికి ఓ గ్రామం చొప్పున 25 గ్రామాల్లో రీసర్వే ఘట్టం ప్రారంభమైంది. మొత్తం 52,467 ఎకరాలను రీ సర్వే చేయాల్సి ఉండగా ఈ మూడు రోజుల్లో 4,635 ఎకరాల రీ సర్వేను పూర్తి చేశారు. రైతులకు నోటీసులు జారీ చేయడం, వారి సమక్షంలోనే రీసర్వేని పూర్తి చేయాల్సి ఉండడంతో సిబ్బంది మరింతగా ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.



కొల్లూరు మండల పరిధిలోని గురువిందపల్లి గ్రామంలో రీసర్వే చేస్తున్న సిబ్బంది

వేధిస్తున్న సిబ్బంది కొరత..

బాపట్ల జిల్లాగా ఆవిర్భవించి రెండున్నరేళ్లు దాటినా ఇప్పటికీ కార్యాలయాల్లో సిబ్బంది కొరత వెంటాడుతూనే ఉంది. సర్వే విభాగంలో ఇద్దరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ఇదే శాఖకు సంబంధించి మండలాల పరిధిలో దాదాపు 15 వరకు వివిధ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న 8 మంది సిబ్బందిని రీ సర్వే విధుల్లో ఉన్నారు. దీంతో కలెక్టరేట్‌లోని రీ సర్వే జిల్లా కార్యాలయంలో పనులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇక రెవెన్యూ విభాగంలో తహసీల్దార్లు 8, డీటీలు 25, రీ సర్వే డీటీలు 11, సీనియర్ అసిస్టెంట్స్ 14, జూనియర్ అసిస్టెంట్స్ 12, టైపిస్టులు 25, వీఆర్‌వోలు 61, ఆఫీస్ సబార్డినేట్స్ 51 ఖాళీలు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయి. దాదాపు మూడో వంతు పోస్టులు రెవెన్యూ విభాగంలో భర్తీకి నోచుకోవడం లేదు.

నివేశన స్థలాలకు భూములు గుర్తించాలి

- వచ్చే నెల 28 నాటికి నివేదిక రూపొందించాలి
- వినియోగంలో లేని భూములను తిరిగి తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నివేశన స్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వ భూములను గుర్తించి ఫిబ్రవరి 28వ తేది నాటికి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ వెంకటమురళి అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధుల విన్నపాల పరిష్కారాలకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ అవసరాల కోసం ఇచ్చి వినియోగంలో లేని భూములను తిరిగి తీసుకోవాలన్నారు. గ్రామాల్లో శ్మశాన భూములకు అవసరమైన భూములను పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణాలకు అవసరమైన భూములను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తాగునీటి పథకాలు, సాగునీటి కాల్వల మరమ్మతులకి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ ప్రఖర్‌జైన్, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, వ్యవసాయాధికారి రామకృష్ణ, వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆర్డీవో పి.గ్లోరియా, మహిళా శిశు సంక్షేమశాఖాధికారి కె.ఉమ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

8

నరహంతకుడు మన్నయ్యపై పీడీ యాక్టు

- పిన్నెల్లికి ప్రధాన అనుచరుడిగా యథేచ్ఛగా నేరాలు
- హత్య, హత్యాయత్నం, రాజకీయ దాడులు.. మొత్తం 15 కేసులు

మంగళగిరి ప్రీమియర్ లీగ్ విజేత గుంటూరు

- ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్
- ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టు
- బహుమతులు అందజేసిన అంబటి రాయుడు


ఎంవోయూ పత్రాలు మార్చుకుంటున్న రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్, రామకృష్ణ

ఎస్ఆర్ఎంలో సిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్

మంగళగిరి సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రెండు రోజులపాటు జరిగే సిస్టమ్స్ ఇంజనీరింగ్ సమ్మిట్ గురువారం ప్రారంభమైంది. వర్సిటీలోని అబ్దుల్ కలాం ఆడిటోరియం వేదికపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మిట్‌ను ప్రారంభించారు. ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్ ఎండీ దాసరి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లు, సీఈవోలు, పరిశోధనా రంగానికి చెందిన నిపుణులు పాల్గొన్నారు. వీసీ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ సిస్టమ్స్ ఇంజనీరింగ్ ప్రాధాన్యత పెరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో వర్సిటీలు సైతం పాఠ్య ప్రణాళికను తదనుగుణంగా మార్చుకోవాలని సూచించారు. రామకృష్ణ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాలు సిస్టమ్స్ ఇంజనీరింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాయని, నూతన ప్రాజెక్టుల ఆవిష్కరణకు సిస్టమ్స్ ఇంజనీరింగ్ దోహదపడుతుందని తెలిపారు. ఏవియేషన్, రైల్వేస్, ఎలక్ట్రికల్స్, ఆటోమొబైల్ రంగాల్లో సిస్టమ్స్ ఇంజనీరింగ్ నిపుణులకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం-ఎఫ్ట్రానిక్స్ మధ్య ఎంవోయూ కుదిరింది. ఇంకోస్ సంస్థ వివిధ యూనివర్సిటీలతో ఎంవోయూ చేసుకుంది.విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల వీసీ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, ఏపీ వీఐటీ వీసీ డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ గంగాధరరావు, బోయింగ్ సంస్థ ఫెలో డాక్టర్ యోగానంద్, ఎస్ఆర్ఎం అసోసియేట్ డీన్ డాక్టర్ మహేశ్వర్ ద్వివేది, ఈసీఈ హెడ్ డాక్టర్ సునీత పాల్గొన్నారు.


ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

బాపట్ల జిల్లా ఎడ్లజతకు ప్రథమ స్థానం

దుర్గి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దుర్గిలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీలు గురువారంతో ముగిశాయి. చివరిరోజు జరిగిన సేద్యపు విభాగం పోటీలను మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజస్విరెడ్డి ఎడ్లజత నిర్ణీత సమయంలో 5524 అడుగుల దూరం బండను లాగి ప్రథమస్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కొప్పురావూరుకు చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్లజత 5361 అడుగులతో రెండోస్థానం, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం ఉయ్యందనకు చెందిన సంపటం వీరబ్రహ్మంనాయుడు ఎడ్లజత 5082 అడుగులతో మూడోస్థానం, గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం పెదగొట్టిపాడుకు చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లజత 5 వేల అడుగులతో నాలుగోస్థానం, పల్నాడు జిల్లా శ్యావల్యాపురం మండలం శానంపూడికి చెందిన అమృతపురి కోటయ్య ఎడ్లజత 4500 అడుగులతో ఐదోస్థానం, ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం మరివేములకు చెందిన సిద్ధి మల్లీశ్వరి ఎడ్లజత 4282 అడుగులతో ఆరోస్థానంలో నిలిచాయి. రిఫరీలుగా గూడా శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్ వ్యవహరించారు. కటకం రామారావు, గండె గోపాలరావు పర్యవేక్షణలో జరిగిన పోటీల్లో ఎంపీపీ యేచూరి సునీతాశంకర్, లింగా రమేష్, చిరుమామిళ్ల కృష్ణయ్య, మాగులూరి నారయ్య, శ్రీహరి, తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, సూరె వెంకటేశ్వర్లు, మేకల దాసు, సింగు నాగేశ్వరరావు, శ్రీరాం కాశీబాబు, వంకమళ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మిర్చి రైతులకు నాణ్యమైన భోజనం

- మార్కెటింగ్ డైరెక్టర్ సునీత
- తొలి రోజు 1100 మంది రైతులకు వడ్డన
- గతేడాది 1.50 లక్షల మందికి లబ్ధి


భోజనం వడ్డిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత, యార్డు పర్సన్ ఇన్‌చార్జ్ భార్గవ తేజ

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన మిర్చియార్డులో మిరపకాయలను అమ్మకానికి తీసుకొచ్చే రైతులకు ఉచితంగా నాణ్యమైన భోజనాన్ని వడ్డిస్తామని మార్కెటింగ్ శాఖ కమిషనర్, డైరెక్టర్ విజయ సునీత తెలిపారు. గురువారం మధ్యాహ్నం మిర్చియార్డులోని రైతు భోజనశాలలో ఆమె మార్కెట్ కమిటీ పర్సన్ ఇన్‌చార్జ్, జాయింట్ కలెక్టర్ అమిలినేని భార్గవతేజతో కలిసి రైతులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రైతులకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. ఈ సందర్భంగా వారితో కాసేపు సంభాషించారు. రైతులు మాట్లాడుతూ తమకు ప్రస్తుతం యార్డులో క్వింటాల్‌కు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకే రకాన్ని బట్టి ధర వస్తుందని, ఇది రూ. 20 వేలు దాటేలా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు కమిషనర్ విజయ సునీత స్పందిస్తూ తాము త్వరలోనే కమీషన్, ఎగుమతి వ్యాపారస్తులతో సమావేశాలు నిర్వహించి ధర పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మధ్యాహ్న భోజనం గురించి మాట్లాడుతూ గతేడాది సీజన్‌లో 1.50 లక్షల మంది రైతులకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఈ సంవత్సరం కూడా అంతకంటే ఎక్కువ మందికే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడతామన్నారు. భోజనంలో ఎక్కడా నాణ్యత తగ్గకుండా నిరంతరం మార్కెటింగ్ అధికారులతో పర్యవేక్షణ జరిపిస్తామన్నారు. పర్సన్ ఇన్‌చార్జ్ భార్గవ తేజ మాట్లాడుతూ మిర్చియార్డులో రైతే రారాజని చెప్పారు. రైతుకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూసుకొనే బాధ్యత మార్కెట్ కమిటీదేనన్నారు. రైతులు విశ్రాంతి తీసుకొనేందుకు ఎయిర్ కండీషనింగ్ సదుపాయం కలిగిన హాల్స్ అందులో పడకలు సిద్ధం చేశామని తెలిపారు. రైతుల సౌలభ్యం కోసం రెండు భోజన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనంలో ఒక స్వీటు, హాటు, పప్పు, ఇగురు, వేపుడు, పచ్చడి, అప్పడాలు, సాంబార్, పెరుగు నిత్యం వడ్డిస్తామన్నారు. తొలి రోజున 1100 మంది భోజనం చేయడం సంతోషకరమని చెప్పారు. మిర్చియార్డు సెక్రెటరీ వినుకొండ ఆంజనేయులు మాట్లాడుతూ గత ఏడాది అల్పాహారం, భోజనం కలిపి ఒక్కో రైతుకు రూ.150 వరకు వెచ్చించారని చెప్పారు. ఈ సంవత్సరం తాము కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి రేటుని రూ. 132.65 పైసలకే ఒప్పించామన్నారు. దీనివలన ఒక్కో ప్లేటుపై రూ.17.35 పైసల ఖర్చు తగ్గించామన్నారు. సీజన్ ముగిసేనాటికి దాదాపుగా రూ. 25 లక్షల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మిర్చియార్డు అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, నరేంద్ర, వివిధసంఘాల నేతలు పాల్గొన్నారు.

నేడు మాజీ మంత్రి వీరయ్య చౌదరి 31వ వర్ధంతి

- నిర్వహణకు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు
- చింతలపూడిలోని స్మృతివనంలో నివాళులు
- వడ్లమూడి గ్రామంలో ఉచిత వైద్యశిబిరం


మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి (ఫైల్)

పొన్నూరు టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పాల రైతుల ఆరాధ్య దైవం, క్షీర విప్లవ సారథి, మాజీ మంత్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 31వ వర్ధంతి కార్యక్రమాలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ విస్తృత ఏర్పాట్లు చేసింది. పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో జన్మించిన వీరయ్య చౌదరి సర్పంచిగా రాజకీయ ప్రస్థానం సాగించి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రిగా ఎన్టీఆర్ క్యాబినెట్లో పని చేశారు. వీరయ్య చౌదరి ఓవైపు రాజకీయ రంగంలో రాణిస్తూనే మరోవైపు రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర అవస్థలు పడుతున్న రైతాంగానికి ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు సంగం డెయిరీని వేదికగా చేసుకొని రైతులను పాడి పరిశ్రమ వైపు మళ్లించారు. పాడి పరిశ్రమ ద్వారా రైతులకు అదనపు ఆదాయం సమకూరేలా వీరయ్య చౌదరి చేసిన కృషి ఆయన్ను పాలవాళ్ల ధూళిపాళ్లగా మార్చివేసింది. పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పనిచేసి రాష్ట్ర వ్యాప్తంగా పాల సొసైటీలను ఏర్పాటు చేయించారు. వీరయ్య చౌదరి చేసిన కృషి ఫలితంగా సంగం డెయిరీ నేడు దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా పేరుగాంచింది. 1994 జనవరి 24న రోడ్డు ప్రమాదంలో వీరయ్య చౌదరి మృతి చెందారు. నేటికి 31 ఏళ్లు అయ్యాయి. ఆయన తదనంతరం ఆయన కుమారుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పొన్నూరు ఎమ్మెల్యేగా ఇప్పటికి ఆరు పర్యాయాలు గెలుపొందారు. సంగం డెయిరీ చైర్మన్‌గా ఎన్నికై దక్షిణ భారతదేశంలో ఆ సంస్థను నంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. నేడు ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉదయం 7.15 గంటలకు చింతలపూడిలోని స్మృతి వనం వద్ద కుటుంబ సభ్యులు నివాళులర్పించనున్నారు. అనంతరం వరుస కార్యక్రమాలు పొన్నూరు - చేబ్రోలు మండలాల్లో నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. చేబ్రోలు మండలంలోని వడ్లమూడి గ్రామంలో వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి.

ప్రోత్సాహకాలేవి?

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విద్యార్థులకు జడ్పీ నుంచి అందాల్సిన ప్రోత్సాహకాల గురించి అధికారులు, పాలకవర్గం ఆలోచించడంలేదు.

దాతల సహకారంతో అల్పాహారం

విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసేందుకు సాధారణ తరగతులే కాకుండా అదనపు సమయాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు అటు సాధారణ తరగతులు, ఇటు ప్రత్యేక తరగతులతో విద్యార్థులు తీవ్రంగా అలసిపోతున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత వారికి ఎటువంటి అల్పాహారం అందదు. ఈ పరిస్థితుల్లో వీరికి అవసరమైన అల్పాహారాన్ని ఏటా జడ్పీ అందిస్తుంది. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాళిక ప్రకారం జనవరి నుంచి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. ఉదయం 8 నుంచి 9, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. రోజంతా చదువు కోసమే కేటాయిస్తుండటంతో విద్యార్థులు మంచి ఆహారం లేక అలసిపోతున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో పౌష్టికాహారం తరహాలో వేరుశనగ ఉండలు, చిక్కీలు, పెసలు, బఠానీలు, శనగల వంటివాటిని ఉడకబెట్టి అల్పాహారం కింద అందించేవారు. ఇందుకు గతంలో రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.10 నుంచి రూ.15 వరకు వెచ్చించేవారు. ఇదంతా జనవరిలోనే మొదలు కావాలి. అయితే ఫిబ్రవరి సమీపిస్తున్నా ఇంతవరకు జడ్పీ నిధులే కేటాయించలేదు.

రెండు రోజుల్లో అందిస్తాం

విద్యాజ్యోతి మెటీరియల్ ప్రింటింగ్‌లో ఉంది. రెండు రోజుల్లో అందిస్తాం. విద్యార్థులకు అల్పాహారం త్వరలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. నిధులతో సంబంధం లేకుండా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సకాలంలో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

\- జ్యోతిబసు, జడ్పీ సీఈవో, గుంటూరు


ధీరజ్ శ్రీకృష్ణను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఏషియన్ యోగాలో భాష్యం విద్యార్థికి బంగారు పతకం

గుంటూరు (విద్య), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): భాష్యం విద్యార్థులు చదువుతోపాటు ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వంగా ఉందని సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఇటీవల సింగపూర్‌లో జరిగిన యోగ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన 9వ తరగతి విద్యార్థి ధీరజ్ శ్రీకృష్ణ అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 6 నుంచి మూడు రోజులపాటు సింగపూర్‌లో జరిగిన ఏషియన్ యోగ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ధీరజ్ కృష్ణ ఒక పసిడి, రెండు రజిత పతకాలు, ఒక కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో తలపడిన ధీరజ్ కృష్ణ ఆర్టిస్ట్ యోగాలో పసిడి పతకం, యోగాసన ఆర్టిస్ట్ ఫెయిర్‌యోగాలో రజిత పతకం, రిథమిక్ యోగాలో కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థి ధీరజ్ శ్రీకృష్ణ మాట్లాడుతూ యోగాలో ప్రతిభ చూపుతున్న తనకు రూ.లక్ష చైర్మన్ భాష్యం రామకృష్ణ ప్రోత్సాహకంగా అందించారని తెలిపారు. ధీరజ్ శ్రీకృష్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం గురువారం నాటికి 557.40 అడుగులు ఉంది. ఇది 226.37 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9633 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7353, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 17,024, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2200, ఎల్ఎల్‌సీ ద్వారా 280, మొత్తం ఔట్‌ఫ్లోవాటర్‌గా 36,490 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

అమ్మాయిలే కావాలి

(5వ పేజీ తరువాయి)

దత్తత కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లు వివరాలు కూడా అందుబాటులో ఉంచితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కానీ గుంటూరు జిల్లాలో దత్తత అవకాశం ఉన్న పిల్లలు ముగ్గురు మాత్రమే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో, స్వచ్ఛంద సంస్థలు, అనాథ శరణాలయాల్లో అనేక మంది పిల్లలు ఉన్నారు. వీరితో పాటు గార్డియన్ సంరక్షణలో మరికొందరు పిల్లలు ఉన్నారు. వీరందరూ దత్తతకు అర్హులే. కానీ వీరిని గుర్తించి దత్తతకు కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా దొరికిన పిల్లల సమాచారం పోలీసులకు ఇస్తే వారిని మాత్రమే దత్తత ఇస్తున్నారు. మిగిలిన వారి గురించి పట్టించుకోవట్లేదని సమాచారం.

సుదీర్ఘంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ..

పిల్లల దత్తత తీసుకునే తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియే సుదీర్ఘంగా సాగుతుంది. పిల్లలు కావాలనుకునే వారు ముందుగా 'సీఏఆర్ఏ.ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇద్దరూ కలిసి దిగిన ఫొటో, పాన్ కార్డు, చిరునామా, ఆధార్, పెళ్లి, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, దీర్ఘకాలిక వ్యాధులు లేవని తెలిపే వైద్యుల సర్టిఫికెట్ వంటి పది రకాల పత్రాలను సదరు సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. వీటితో పాటు రూ.6 వేలు డీడీ తీయాలి. ఆ తర్వాత ఆయా వివరాలు సరైనవా కాదా, నమోదుచేసిన చిరునామాలోనే ఉంటున్నారా అని ఐసీడీఎస్ పీడీ, మెడికల్ అధికారి, చైల్డ్ అధికారులు, శిశుగృహ పర్యవేక్షకులతో కూడిన రిపోర్టుకమిటీ విచారణ చేపడుతుంది. వారు వివరాలు సరైనవి అని ధృవీకరించిన తర్వాతనే సదరు తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ అందుబాటులోకి వస్తుంది. ఈ రిజిస్ట్రేషన్‌కు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. రిజిస్ట్రేషన్ నెంబరు ప్రకారం వీరి సంఖ్య వచ్చినపుడు వీరు చెప్పిన పిల్లలు అందుబాటులో ఉంటే అప్పుడు తల్లిదండ్రులకు చట్టప్రకారం దత్తత ఇస్తారు.

- దత్తత తర్వాత పిల్లల పరిస్థితిపై అధికారులు నిత్యం పర్యవేక్షిస్తారు. శారీరక హింసలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే దత్తత ప్రక్రియను రద్దు చేసి, పిల్లలను వెనక్కి తీసుకుని తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తారు.
- 2017కు ముందు ఏపీ జిల్లాలో పిల్లలు దొరికితే ఆ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు మాత్రమే దత్తత ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత ఏ రాష్ట్రం వారైనా పిల్లలను దత్తత తీసుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించింది.

సమాచారం ఇవ్వండి..



జిల్లాలోవున్న అనాథ పిల్లలు, పోషణకు భారమైన పిల్లలు సమాచారాన్ని ఐసీడీఎస్ కార్యాలయంలో ఇవ్వండి. దత్తత విషయంలో ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎంత సమయం పడుతుంది అనే విషయాలపై చాలామందికి అవగాహన లేదు. అందుకే ప్రక్రియ ఆలస్యమవుతుంది. కొంతమంది ఈ రోజు దరఖాస్తు చేసుకుని రేపే పిల్లలు కావాలంటారు. కాస్త ఆలస్యమవ్వగానే ప్రత్యామ్నాయమార్గాలు ఎంచుకుంటారు. చట్టబద్ధంగా దత్తత సురక్షితం. భవిష్యత్తులో పిల్లలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేస్తాం.

\- విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్, గుంటూరు జిల్లా


విజయపురిసౌత్‌లో భూములను పరిశీలిస్తున్న ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యులు

సాగర్ విమానాశ్రయ భూముల పరిశీలన

మాచర్ల రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): న్యూఢిల్లీకి చెందిన ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని జాయింట్ జనరల్ మేనేజర్ ఏఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యాన ఆరుగురు సభ్యుల బృందం గురువారం నాగార్జునసాగర్‌లో విమానశ్రయం ఏర్పాటుకు కావాల్సిన భూములను పరిశీలించారు. గురజాల ఆర్డీవో మురళీకృష్ణతో కలిసి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు విజయపురిసౌత్, పశువేముల, చింతలతండా, నాగులవరం గ్రామాల్లో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రతిపాదించిన భూములను పరిశీలించి నివేదికను సిద్ధం చేశారు. సాగర్‌లో నూతన ఎయిర్‌పోర్టుకు కావాల్సిన సౌకర్యాలు, వాతావరణ పరిస్థితులను అంచనా వేశారు. బృందం వెంట తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ రఘుపతి తదితరులు ఉన్నారు.

హిమాలయ అగ్రిటెక్‌పై నిఘా

- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సూర్య శ్రావణ్ కుమార్


డీ సూర్య శ్రావణ్‌కుమార్, విజిలెన్స్, ఎన్ఫోర్సుమెంట్ ఎస్పీ

గుంటూరు సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా పురుగు మందులు, బయో ఉత్పత్తులు రైతులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హిమాలయ అగ్రిటెక్‌పై పూర్తి స్థాయిలో నిఘా ఏర్పాటు చేసినట్లు గుంటూరు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ డి.సూర్యశ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయనమాట్లాడుతూ హిమాలయ అగ్రిటెక్‌పై వచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో వినుకొండ సమీప ప్రాంతంలోని గ్రామంలో ప్రత్యేకంగా తనిఖీ చేపట్టినట్లు వివరించారు. అక్కడ గతంలో అదే సంస్థ పేరుతో వ్యాపారం చేసి పురుగు మందులు అమ్మినట్లు తేలిందని, ప్రస్తుతం అక్కడ ఏ విధమైన కార్యకలాపాలు జరగడం లేదని తెలిపారు. ఇదే సంస్థ పై గతంలో నకిలీ మందులు అమ్మారన్న ఆరోపణలపై వినుకొండలో కేసులు నమోదు అయినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. తాజాగా ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో చేసిన తనిఖీలో పల్నాడు ప్రాంతంలో అమ్మకాలు జరపడం లేదని తేలిందన్నారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లో అమ్మకాలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో నిఘా ను ఉంచామని తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కల్యాణ్‌రాజు

ఆరుగురు గంజాయి విక్రేతలు అరెస్టు

- 1250 గ్రాములు స్వాధీనం.. డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడి

తాడేపల్లి టౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పరిధిలో గంజాయి తాగుతూ, విక్రయిస్తున్న ఆరుగురిని సీఐ కల్యాణ్‌రాజు అరెస్టు చేశారు. పోలీసు స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నార్త్ జోన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కృష్ణా కెనాల్ రైల్వే జంక్షన్ సమీపంలో కొందరు యువకులు గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో తాడేపల్లి సీఐ కల్యాణ్‌రాజు సిబ్బందితో కలిసి నిఘా పెట్టి దాడి చేశారు. ఈ ఘటనలో నందు బంద్రెడ్డి, షేక్ మహబూబ్ బాషా, ఓట్ల ప్రవీణ్, మేడా ఆనందరావు, షేక్ బాజి, షేక్ మహబూబ్ జానీ అనే ఆరుగులు యువకులను అదుపులోకి తీసుకోగా మహానాడుకు చెందిన మణికంఠ అనే యువకుడు పారిపోయాడని తెలిపారు. వీరి నుంచి 1 కేజీ 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

హాస్టల్ గదిలో విద్యార్థి ఆత్మహత్య


కేకే నవదేవ్ (ఫైల్ ఫోటో)

మంగళగిరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మంగళగిరిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళగిరి మండలం కురగల్లు గ్రామం పరిధిలోని అమృత విశ్వవిద్యాలయ పీఠం కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న కేకే నవదేవ్ (22) హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సీసీ కెమెరాలను పరిశీలించి, ఆత్మహత్యకు ముందు నవదేవ్ రాసిన సూసైడ్ నోట్, నోటు పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.10
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	145.154.165
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

తొలిసారిగా లక్షకు పైగా టిక్కీల రాక

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత మిర్చి సీజన్‌లో తొలిసారి గురువారం మిర్చియార్డుకు 1,01,210 టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 96,802 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 63,895 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో యార్డు ప్రాంగణం లారీలు, మిర్చి టిక్కీలతో రద్దీగా మారింది. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	7500	14000
నంబరు. 5	8000	13500
273	11000	11000
341	9500	15000
4884	12000	12000
సూపర్ 10	9500	11000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7200	15500
బ్యాడిగి	7500	14000
దేవనూరు డీలక్స్	10000	14000
తెల్లకాయలు	4000	10500

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	8000	13300
నంబరు. 5	9000	9000
273	--	--
341	9000	10000
4884	--	--
సూపర్ 10	--	--
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7200	15000
బ్యాడిగి	8500	12500
దేవనూరు డీలక్స్	11500	11500
తెల్లకాయలు	4500	8500

నేడు గిరిజనులకు ప్రత్యేక గ్రీవెన్స్

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో శుక్రవారం గిరిజనులకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్టీ సంక్షేమ సాధికారిత కార్యాలయం వారు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని గిరిజనులంతా వారి సమస్యలను ప్రతినెల నాలుగో శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో తెలియజేసి పరిష్కారించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు ఉపయోగించుకోవాలని కోరారు.

మెగాజాబ్ మేళాను యువత వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగయువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈనెల 31వ తేదీన మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సౌజన్యంతో మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. 50కంపెనీలతో 1000 మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వివరాలకు 8500015566 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖరబాబు, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ, మండల అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, పల్లం సరోజనీ, మునేశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

జిల్లా రవాణాశాఖాధికారి పరందామరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా రవాణాశాఖాధికారి పరందామరెడ్డి

పిట్టలవానిపాలెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు రోడ్డు నిబంధనలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని జిల్లా రవాణాశాఖాధికారి టీకే పరందామరెడ్డి తెలిపారు. కేర్ యోగా, నేచరోపతి మెడికల్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరందామరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రోడ్డు నిబంధనలు పాటించకపోవటమే దీనికి కారణమన్నారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి డీబీవీ రంగారావు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం చట్టవిరుద్ధమని తెలిపారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, కళాశాల నిర్వాహకులు కిషోర్‌రాజు, ప్రిన్సిపాల్ సౌమ్య మహేష్ పాల్గొన్నారు.

17 బాటిల్స్ మిలటరీ మద్యం స్వాధీనం

రేపల్లె, జనవరి, 23 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మిలటరీ మద్యం అమ్ముతున్న ఇద్దరిని ఏపీఈఎస్‌టీ అధికారులు గురువారం అరెస్టు చేశారు. నిజాంపట్నంలో అక్రమంగా మిలటరీ మద్యం అమ్ముతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ ఎం రాంప్రసాద్, ఎస్ఐ శ్రీనివాసరావులు ఈ దాడులు నిర్వహించారు. దాడిలో 17 బాటిల్స్ మిలటరీ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. అక్రమంగా ఎవరైనా మద్యం అమ్మకాలు జరపరాదని సూచించారు. నాటుసారాకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే తమకు తెలపాలని కోరారు. కానిస్టేబుల్స్ వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో అలసత్వం తగదు

చెరుకుపల్లి, జనవరి 23 (అంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యల పరిష్కారంలో సిబ్బంది అలసత్వం తగదని విద్యుత్ వినియోగదారుల ఫోరం ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమ్మానియేలు పేర్కొన్నారు. గురువారం స్థానిక రామశాస్త్రి కల్యాణ మండపంలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై (విద్యుత్ లోక్ అదాలత్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ బిల్లులు, రాయితీలపై అవగాహన కల్పించారు. 12 అర్జీలను పరిష్కరించారు. ఈసందర్భంగా ఫోరం ఛైర్‌పర్సన్ ఇమ్మానియేలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాకపోతే గుణదలలోని తమ సీజీఆర్ఎఫ్ కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో అధికారులు కే వెంకటకృష్ణ, సీహెచ్ శ్రీనివాసరావు, ఏ సునీత, బాపట్ల ఎస్ఈ జీ ఆంజనేయులు, బాపట్ల డివిజన్ లోని డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల పనితీరుపై కమిషనర్ తనిఖీ

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్య కార్మికుల పనితీరు, హాజరు పట్టీని గురువారం తెల్లవారుజామున మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ టూ డోర్ కలెక్షన్ తప్పనిసరిగా చేయాలన్నారు. అన్నక్యాంటీన్‌ను పరిశీలించి ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు. అనంతరం కార్యాలయం నందు సచివాలయం శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పారిశుధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. దోమల ఫాగింగ్ ప్రతిరోజు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు.

26న జంతువధ నిషేధం

రిపబ్లిక్‌డే రోజు జంతువధ నిషేధించటం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. కావున పట్టణ పరిధిలోని చికెన్, మటన్ స్టాల్స్‌తోపాటు రెస్టారెంట్‌లు, హోటల్స్ యజమానులు సహకరించాలని కోరారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మంత్రి లోకేశ్ కృషి

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ
● ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు



లోకేశ్ జన్మదిన కేక్‌ను పార్టీశ్రేణులతో కలిసి కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన, బావుడా ఛైర్మన్ సలగల, జయప్రకాష్ నారాయణ తదితరులు

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలపారు. మంత్రి 42వ జన్మదిన వేడుకలను బాపట్ల టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. పార్టీశ్రేణులతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి అక్కడ జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొచ్చి పరిశ్రమలు నెలకోల్పే విధంగా మంత్రి లోకేశ్ చర్యలు చేపడుతున్నారన్నారు. కోటిమందితో సభ్యత్వం చేయించి వారి సంక్షేమానికి కృషి చేస్తూ భరోసా కల్పించారని కొనియాడారు. కార్యకర్తల శ్రేయస్సు కోసం గతంలో ఎవ్వరూ చేయని కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖరబాబు మాట్లాడుతూ ఎన్టీ రామారావు స్ఫూర్తితో లోకేశ్ చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. విద్యారంగంతోపాటు ఉపాధిరంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజనీ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు హేమలత, బీసీసెల్ నాయకుడు ఎం శేషుకృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు కాగిత నాగభూషణమ్మ, సీనియర్ నాయకుడు మందపాటి ఆంద్రేయ, అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, బూర్లె రామసుబ్బారావు, వేమవరపు విజయ్‌కుమార్, చేజర్ల సతీష్, గేరా చార్లెస్, కర్పూరపు రామారావు, కిషోర్, మునేశ్వరరావు, దారా అశోక్, మహిళా నాయకులు బొద్దు కూరి విజయ, కూచిపూడి ఝాన్సీరాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయం వద్ద

మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కార్యాలయం వద్ద నిర్వహించారు. రైల్వేబోర్డు మెంబరు పఠాన్ రాజేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రానికి లోకేశ్ నాయకత్వం అవసరమన్నారు. యువతరానికి విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. మంత్రి లోకేష్ నాయకత్వంలో ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చందోలు పోలీసుస్టేషన్ కూడలి నందు మండల అధ్యక్షుడు ఎండీ అఫ్జల్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చందోలు గ్రామ అధ్యక్షుడు ఎండీ రజాక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్‌ను కట్ చేసి అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఖాజా, మస్తాన్, అతావూర్ రహమాన్, సలీం, చందోలు-2 నీటి సంఘం అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, చాందు జానీ, అహ్మద్, సాధిక్ బాజీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న లోకేశ్

కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురళీధర్‌రావు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధర్‌రావు, అనగాని శివప్రసాద్ తదితరులు

రేపల్లె, జనవరి 23 (అంధ్రజ్యోతి): రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి లోకేశ్ అహర్నిశలు కష్టపడి ప్రజల మన్ననలు పొందుతున్నారని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురళీధరరావు తెలిపారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో మంత్రి లోకేశ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో మంత్రి పదవి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, జీవీ నాగేశ్వరరావు, కోపనాతి రాజశేఖర్, పందాని సాయికుమార్, అమర్నాథ్, నాగశ్రీ, యలవర్తి లక్ష్మీ, తాడిపత్రి మల్లికార్జునరావు, నేల కోటేశ్వరరావు, సజ్జా ప్రసాద్, ల్యాబ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు పార్టీ కార్యాలయంలో

అమృతలూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్ పుట్టిరోజు సందర్భంగా పార్టీ నాయకులు యలవర్తి బ్రహ్మానందం గురువారం కేక్ కట్ చేశారు. కొత్తపల్లి రవీంద్రబాబు, తుమ్మల భుజంగరావు, కొనరాజు దేవకుమార్, పాములపాటి వెంకటసుబ్బారావు, ఐమళ్ళ ప్రమోద్, వన్నా బెనర్జీ, ఆళ్ళ అంకమ్మరావు, నార్ల శ్రీను, అచ్చన వెంకటేశ్వరరావు, అజయ్, మ్యాథ్యూస్, బేతాళ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకుడు లోకేశ్

● టీడీపీ అధికార ప్రతినిధి విజయబాబు



టీడీపీ కార్యాలయంలో లోకేశ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేత విజయబాబు, పార్టీ శ్రేణులు

వేమూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): సమర్థవంతమైన నాయకుడు నారా లోకేశ్ అని బాపట్ల పార్లమెంటరీ స్థాయి తెలుగుదే శం పార్టీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు కార్యక్రమాన్ని గురువారం వేమూరు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విజయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. యువకులు ఉత్సాహంతో లోకేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విజయబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి యువనేత లోకేశ్ కష్టం ఎంతో ఉందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబునాయుడు తరువాత పార్టీని సమర్థవంతంగా నడిపించే యువకుడిగా ఆయన నిలబడతారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ హనీఫ్, యలవర్తి సురేంద్ర, ఇస్సాకు, మన్నెపసి, అన్నే ప్రసాద్, డి.సుధాకర్, విశ్వం, కలవ మణికంఠ, కోగంటి శ్రీనుబాబు, కోగంటి రాజేష్, గోపినాథ్, ఫణికుమార్ పలు గ్రామాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

● ఏఎన్‌యూ దూర విద్య డైరెక్టర్ వంకలపాటి వెంకటేశ్వరరావు



కళాశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు, మంతెన శివరామరాజు

పిట్టలవానిపాలెం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, వక్తృత్వం, వ్యాస రచనపోటీల్లో మరింతగా రాణించాలని ఆచార్య నాగార్జున యూనివర్సిటి దూరవిద్య డైరెక్టర్ వంకలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున, కృష్ణా, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయాలకు అంతర్ కళాశాలల వ్యాసరచన, వక్తృత్వం పోటీలు గురువారం నిర్వహించారు. విజేతలకు నగదుతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన డక్కన్ ఫైన్ కెమికల్స్ వారి సౌజన్యంతో కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను గురువారం అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ డీఎస్ రాజు జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 60 మంది విద్యార్థులకు సుమారు 5లక్షల రూపాయలు అందజేశారు. ఏఎన్‌యూ దూరవిద్య డైరెక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు డాక్టర్ మంతెన నరసరాజు, కళాశాల ఉపాధ్యక్షుడు మంతెన శివరామరాజు, కళాశాల జాయింట్ సెక్రటరి మంతెన కృష్ణంరాజు, కళాశాల ప్రిన్సిపాల్ టి.శివప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేతాజి సేవలు ఆదర్శనీయం

● మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు



సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న పీసీ సాయిబాబు తదితరులు

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి తిరుగులేని యోధుడిగా భారతీయుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నేతాజి సుభాష్ చంద్రబోస్ సేవలు ఆదర్శనీయమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. పట్టణంలోని విజయలక్ష్మీపురం మాజీ సైనిక సంక్షేమ సంఘ కార్యాలయంలో గురువారం నేతాజి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ అఖండ భారతదేశానికి నేతాజి అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పుట్టా ఆదిశేషురెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు శేషగిరిరావు, దుర్గారావు, షేక్ నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భరతమాత ముద్దు బిడ్డ నేతాజి

● పీసీ సాయిబాబు

భరతమాత ముద్దుబిడ్డ నేతాజి అని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల నేతాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో న్యాయవాది జమ్మద్‌బాషా, అధ్యాపకులు సత్యానందం, డానీయేలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● **భట్టిప్రోలు(కొల్లూరు):** వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో స్ఫూర్తి స్థల్‌లో గురువారం సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమరసతా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరతమాత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, ధైర్యవంతుడు ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని తయారు చేసి ధైర్యంగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రావూరి సత్యనారాయణమూర్తి, కౌతరపు చిదంబరం, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు, జంజనం హేమశంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే సరైన బాటలు వేసుకోండి

● సైనిక్ సేవాపరిషత్ కల్నల్ రాంబాబు

చుండూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జీవితం ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలంటే పాఠశాల స్థాయిలోనే సరైన పునాదులు వేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ సైనిక్ సేవాపరిషత్ అధ్యక్షుడు కల్నల్ పాలేటి రాంబాబు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సందర్భంగా గురువారం యడ్లపల్లి శ్రీఆలపాటి వెంకట్రామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ నాగరాజు, సైనిక్ సేవా పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, రత్నప్రసాద్, సుబేదార్, గరిమల నాగేశ్వరరావు, బెల్లంకొండ సురేష్, రావి సాయిబాబా, ఇన్‌చార్జి హెచ్ఎం జాన్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి పంపిణీ

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చేయూతనందిస్తున్నట్లు ఎమ్మెల్యే నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పట్టణంలోని పటేల్ నగర్‌కు చెందిన వేగేశన రామకృష్ణంరాజుకు రూ.1,97,897, పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం.. కోలాటి కుమార్‌కు రూ.1,95,858, గడ్డంవారిపాలెంకు చెందిన పేరుంది భానుకు రూ.39,729, పట్టణానికి చెందిన కోళ్ళపూడి సింగయ్యకు రూ.లక్షా20వేలు, 29వ వార్డుకు చెందిన కోట కృష్ణకు రూ.1,73,334ల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

● మొవ్వా శరత్ చంద్ర

చుండూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల పాఠశాల స్థాయిలోనే శారీరక మానసిక వికాసానికి ప్రభుత్వం అనేక పథకాలు రూపొందిస్తుందని దీనికోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిరంతరం పాటు పడుతున్నారని బాపట్ల పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మొవ్వా శరత్‌చంద్ర అన్నారు. గురువారం మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా చుండూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు ఆయన స్టడీ మెటీరియల్ అందించి విద్యార్థులు పాఠశాలకు మంచి ఉత్తీర్ణత సాధించి పెట్టాలని కోరారు. యువతకు రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఆలపాటి సురేష్, పద్యాల కేశవ, వంపుగాని గురవయ్య, వగ్రాణం బాలకృష్ణ, లంక ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

దైవభక్తితోపాటు దేశభక్తి ఉండాలి

● ధర్మప్రచారక్ హేమశంకరరావు

బాపట్ల, జనవరి 23 (అంధ్రజ్యోతి) : దైవభక్తితోపాటు దేశభక్తి కలిగియుండాలని సమరసత సేవాఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలిపారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేది వరకు భరతమాత పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గురువారం బాపట్ల కొత్రావారివీధి రామాలయం నందు, బెస్తపాలెం రామాలయం వద్ద భరతమాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కన్వీనర్ కొత్రా పద్మ,అంజి, గురుస్వామి, మండల కన్వీనర్ మోదడుగు సూరిబాబు, వెంకటేశ్వర్లు, భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి డబ్బులు అపహరణ

బాపట్ల, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తట్టలో తేగలు పెట్టుకొని రోడ్ల వెంట తిరిగి విక్రయించుకునే వృద్ధురాలి దగ్గర ఉన్న డబ్బులు లాక్కొన్ని ఓ వ్యక్తి పలాయనం చిత్తగించాడు. వివరాల్లోకి వెళితే గవినివారిపాలెం గ్రామానికి చెందిన మరియమ్మ అనే వృద్ధురాలు ప్రతిరోజు రైల్వేస్టేషన్, ఏరియావైద్యశాల పరిసరాలలో తేగలు అమ్ముకొని జీవనం సాగిస్తుంది. గురువారం ఓ వ్యక్తి వచ్చి తేగలు కొని ఆమెతోపాటు నడుచుకుంటూ వచ్చి ఏరియావైద్యశాల టర్నింగ్‌లో ఆమె దగ్గర ఉన్న డబ్బులు లాక్కొన్ని పారిపోయాడు. బోరున విలపిస్తూ కష్టపడి సంపాదించిన డబ్బులంతా కాజేశాడంటూ దారిన పోయేవారికి చెప్పుకుంది. ఈ విషయాన్ని స్థానికులు పట్టణ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. విచారిస్తున్నట్లు సీఐ రాంబాబు తెలిపారు.

పోలీసుల సమక్షంలోనే కొట్లాట

బాపట్ల, జనవరి 23 (అంధ్రజ్యోతి) : రోడ్ల మీద తట్టలు, బుట్టలు, తోపుడు బండ్లు పెట్టి వ్యాపారం చేస్తూ వాహనచోదకులకు, ప్రయాణికులకు ఆటంకం కలిగించటమే కాకుండా పోలీసుల సమక్షంలోనే గొడవలు పడటం ,కొట్టుకోవటం, అడిగినవారికి వార్నింగ్ ఇవ్వటం బాపట్లలో పరిపాటిగా మారింది. గురువారం గడియార స్తంభం దగ్గర పట్టణ నడిబొడ్డున ఒక వ్యాపారి దగ్గర కొనుగోలు చేసేందుకు వచ్చిన వ్యక్తితో గొడవపడి చివరకు అతడిని కొట్టాడు. అడ్డుకునేందుకు వెళ్లిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నెట్టివేసి కొట్లాటకు దిగిన వీడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది.

పేదలకు జీవనోపాధి కల్పించాలి

● అధికారులను ఆదేశించిన కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లోని పేదలకు ఉపాధిహామీ పథకం ద్వారా జీవనోపాధి కల్పించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మండలాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 25 మండలాల్లో కేటాయించిన పనుల్లో 80శాతం కంటే తక్కువగా ఉన్న మండలాల్లో జనవరి, ఫిబ్రవరి, మార్చినెలల లోపు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటకు రోజువారి లక్ష్యాలను నిర్దేశించటం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి వారి పనిశాతాన్ని పెంచాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలన్నారు. ఇప్పటి వరకు ఎస్సీ కుటుంబాలకు 70.49శాతం, ఎస్టీ కుటుంబాలకు 59.68, ఇతర కుటుంబాలకు 59.27శాతం పనిదినాలు కల్పించామన్నారు. ప్రతిగ్రామంలో ఎస్సీ కుటుంబాలలో ఎంతమందికి జాబ్‌కార్డులు ఉన్నాయో చూచుకోవాలన్నారు. ఎంతమందికి పనికల్పించామో లెక్కించుకుంటూ మండల ప్రగతిని పెంచేవిధంగా చూడాలన్నారు. జిల్లాకు 681 గోకులాల నిర్మాణానికి లక్ష్యాలను ఇవ్వగా 336 గోకులాలను పూర్తి చేయగలిగామన్నారు. మిగిలిన లక్ష్యాలను పూర్తి చేయుటకు రోజువారి టార్గెట్ ఏర్పాటు చేసుకొని నెలాఖరలోపు పూర్తి చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్

ప్రతి గ్రామపంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునర్నిర్మాణం, బోధన సిబ్బంది పునర్విభజనపై విద్యాశాఖ, అనుబంధశాఖల జిల్లా, మండస్థాయి అధికారులతో గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో డ్రాపవుట్స్, బాల్య వివాహాలు అరికట్టటం, నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆయా సమావేశాల్లో డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ పద్మ, డీఆర్‌డీఏ పీడీ పద్మ, డీఎల్‌డీవో సీహెచ్. విజయలక్ష్మీ, బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, ఎంపీడీవోలు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల కోసం తాత్కాలిక షెడ్‌లు ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజల సౌకర్యం కోసం తాత్కాలిక షెడ్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో స్థల పరిశీలన చేసిన ఆయన మాట్లాడుతూ సమస్యలు తెలియజేసేందుకు వచ్చే ప్రజలు కోసం టాయిలెట్స్, భోజన సదుపాయాలు, చేనేత వస్త్ర ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయల ప్రదర్శన ఏర్పాటు చేయటానికి 4 రకాల షెడ్‌లు నిర్మించటానికి చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● 26 కిలోమీటర్ల మేర పైపు లైన్ నిర్మాణం
● 8.60 కోట్ల నిధులు మంజూరు
● 22 పంచాయతీలకు పూర్తి స్థాయిలో తాగునీరు



ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

రేపల్లె, జనవరి 23 (అంధ్రజ్యోతి): ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందించడమే టీడీపీ కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని కట్టవా గ్రామంలో నూతనంగా నిర్మించే ఓవర్ హెడ్ ట్యాంకుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టవా గ్రామంలో పూర్తి స్థాయిలో తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక దృష్టి సారించి రూ.8 కోట్ల 60 లక్షలు మంజూరు చేయించారని 22 గ్రామాలకు పూర్తి స్థాయిలో తాగునీరు అందించనున్నారని తెలిపారు. ఈ మేరకు 26 కిలోమీటర్లు పైపు లైన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 8 ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతు న్నట్లు తద్వారా తీర ప్రాంతంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు రేపల్లె రామాంజనేయులు, తెలుగు యువత అధ్యక్షుడు కొలసానిరాము, పార్టీ నాయకులు రేపల్లె సురేష్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పశువుల, పాల ఉత్పత్తి పెంపునకు ప్రోత్సాహకాలు

● పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి



పశుపోషకులతో మాట్లాడుతున్న వెటర్నరీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి

వేమూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సాంకేతిక విజ్ఞానాన్ని పశు సంవర్ధక శాఖ పశుపోషకులైన రైతులకు నిరంతరం అందిస్తుందని, దేశవాళీ పశువుల, పాల ఉత్పత్తి పెంపుదల నిమిత్తంగా ప్రోత్సాహకాలను కూడా ప్రవేశ పెట్టిందని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై పద్మావతి తెలిపారు. గ్రామ గ్రామాన పశు వైద్యశిబిరాలు కారక్రమాల నిర్వహణలో భాగంగా గురువారం జంపనిలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి డాక్టర్ పద్మావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ పశువుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. లాభదాయకమైన పశుపోషణ విధానాన్ని వివరించారు. గొర్రెలు, మేకలు, పందుల్లో ఉత్పాదక పునరుత్పాదన పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కృషి చేస్తామన్నారు. ఆరోగ్యశాఖ అనుసంధానంతో పశువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధులను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. యువతకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు గోకులం పథకం ద్వారా సబ్సిడీ రుణాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ డాక్టర్ జనార్ధనరావు, వెటర్నరీ సర్జన్ డాక్టర్ యశ్వంత్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ అయినంపూడి శిరీషారాణి, సందీప్, బల రాం, టీడీపీ నాయకులు షేక్ హనీఫ్, గవిని లక్ష్మీదుర్గ, రవిబాబు, వాసుదేవరాయుడు, రైతులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

● జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎర్రయ్య

వేమూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని బాపట్ల జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎర్రయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల పనితీరుపై ఆరా తీశారు. ప్రీఫైనల్ వన్ ఎగ్జామ్స్ నిర్వహిస్తుండగా పరీక్షలు నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు విధానం విద్యార్థుల స్థాయిని గుర్తించి రికార్డులు పరిశీలించారు. ప్రతిరోజు నూరుశాతం విద్యార్థులు హాజరయ్యే విధంగా సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉత్తమ సాధన కోసం సమిష్టి కృషి చేయాలన్నారు. సంకల్ప మెటీరియల్‌పై విద్యార్థులను అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ మెటీరియల్ ద్వారా మంచి మార్కులు సాధించుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల కేటగిరిని గుర్తించి సీ, డీ, ఈ, ఎఫ్ కేటగిరిల విద్యార్థులను ఒక్కొక్క అధ్యాపకుడు ఆయా సబ్జెక్టుల ద్వారా వారిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన స్కిల్ హబ్ సెంటర్‌ను పరిశీలించారు. ఇంతవరకు నిర్వహించిన కుట్టు శిక్షణ తరగతులు కంప్యూటర్ శిక్షణ తరగతులను ఎంతవరకు ఎంతమంది యువతులకు అందించారని విషయంపై వివరాలను తెలుసుకున్నారు.






వినూత్నంగా.. సుందరంగా

బయట ఎన్ని ఒత్తిళ్లు ఎదుర్కొన్నా ఇంటికి రాగానే ప్రశాంత వాతావరణం ఉండాలని అందరూ కోరుకుంటారు. అందుకు తగ్గట్లుగానే ఇంటి వాతావరణం ఉండేలా ఒక్కొక్కరూ ఒక్కోలా అలంకరించుకుంటారు. గుంటూరు ఏటీఅగ్రహారం పాతిమానగర్‌కి చెందిన ఓ వ్యక్తి తన ఇంటిని వినూత్నంగా ముస్తాబు చేశారు. ఇల్లు చూడటానికి అమెరికాలోని వైట్‌హౌస్‌ను తలపిస్తూ ఉండగా, దాని ముంగిట పచ్చని పూల మొక్కలు, అందమైన కుండీలతో చూడముచ్చటగా అలంకరించారు. రైతు సాగు బడితో పొలానికి పచ్చని చీరలు కడితే ఈ ఇంటి యజమాని తీరుబడితో మొక్కలు నాటి ఇంటికి ఇలా పచ్చని రంగేసినట్లు చేసి అందరి ప్రశంసలు పొందుతున్నారు.

- గుంటూరు (ఆంధ్రజ్యోతి)

మంగళగిరి ప్రీమియర్ లీగ్
విజేత గుంటూరు

- ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్
- ద్వితీయ స్థానంలో నిలిచిన నెల్లూరు జట్టు
- బహుమతులు అందజేసిన అంబటి రాయుడు

మంగళగిరి సిటీ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్-3 పోటీల్లో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలిచింది. గుంటూరు-నెల్లూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోరులో గుంటూరు జిల్లా జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచిన గుంటూరు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. నెల్లూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 160 పరుగులు చేసి ఆలౌటయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు 18.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 161 పరుగులు చేసి ఘనవిజయం సాధించింది. 48 పరుగులు చేసి, 5 వికెట్లు తీసిన మహిప్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడు. తృతీయ స్థానం కోసం కడప-విజయనగరం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 50 పరుగులు చేసిన ధృవకుమార్‌రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కింద బోగి వినోద్, కనికళ్ల చిరంజీవి సహకారంతో రూ.పదేసి వేల చొప్పున అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన కే.మహిప్ కుమార్‌కు బత్తుల హరిదాస్ రూ.50 వేలు, బెస్ట్ బ్యాటర్ ఎం.వాసుదేవరాజుకు కాసరనేని జస్వంత్ రూ.25 వేలు, బెస్ట్ బౌలర్ గిరీష్‌కు తాడిపత్రి అజయ్‌కుమార్ రూ.25 వేలు, మ్యాన్ ఆఫ్ ది కీపర్‌గా నిలిచిన సోహాన్ వర్మకు మాత్రపు జెస్సీరాజ్ రూ.15 వేల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. టోర్నీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి మంత్రి నారా లోకేశ్ సహకారంతో టీషర్టులు, ప్యాంట్లు అందజేశారు.

లోకేశ్ చర్యలు భేష్ : అంబటి రాయుడు

మంగళగిరి నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మంత్రి లోకేశ్ చూపుతున్న చొరవ అభినందనీయమని భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తెలిపారు. ఎంపీఎల్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రి లోకేశ్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ప్రతి ఏటా టోర్నీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలోనే క్రీడాకారులకు మెరుగైన వసతులు ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ నుంచో ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో ఆడనున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, అపెక్స్ కమిటీ కౌన్సిల్ మెంబర్ దంతుగౌరు విష్ణుతేజ్, సేల్ కంపెనీ అధినేత రాఖి గిల్, సక్కు గ్రూపు అధినేత ధర్మతేజ, ఉషోదయ సంస్థ అధినేత యుగంధర్, ఏపీ పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ ధర్మకర్తమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



విజేతగా నిలిచిన గుంటూరు జిల్లా జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న అంబటి రాయుడు

నరహంతకుడు మన్నయ్యపై పీడీ యాక్టు

- పిన్నెల్లికి ప్రధాన అనుచరుడిగా యథేచ్ఛగా నేరాలు
- హత్య, హత్యాయత్నం, రాజకీయ దాడులు.. మొత్తం 15 కేసులు


మన్నయ్య

నరసరావుపేట, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడిగా హత్య, హత్యాయత్నం, రాజకీయ దాడులతో చెలరేగిపోయిన కరుడుగట్టిన నేరస్థుడైన దుర్గి మండలం జంగమేశ్వరపాడుకు చెందిన ఊరబండి మన్నయ్యపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపింది. మన్నయ్యపై పీడీ యాక్టు నమోదు చేసినట్లు ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం తెలిపారు. 2010 నుంచి 2024 ఎన్నికల వరకు అప్రతిహతంగా నేరాలను సాగించాడు. గత ఎన్నికల సందర్భంగా టీడీపీ వ్యక్తులపై దాడులకు తెగబడ్డాడు. మన్నయ్యపై మొత్తం 15 కేసులు ఉన్నాయి. పిన్నెల్లి అండదండలతో దుర్గి మండలాన్ని మన్నయ్య శాసించాడు. దుర్గి మండలం జంగమేశ్వరపాడుకు చెందిన మన్నయ్య ఆదే గ్రామానికి చెందిన టీడీపీ నేత జల్లయ్యతో రాజీ పడినట్లుగా నమ్మించి దాడులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో జల్లయ్య హత్యకు గురయ్యాడు. ఎన్నికల సందర్భంగా పాల్వాయిగేటు, కారంపూడి, మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీల్లో జరిగిన దాడుల్లో మన్నయ్య కీలకంగా వ్యవహరించాడు. ఎన్నికల ఘటనల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుడు వెంకట్రామిరెడ్డితో కలసి పరారయ్యాడు. ఇటీవల మాచర్ల కోర్టులో లొంగిపోయాడు. గురజాల సబ్ జైలో రిమాండ్‌లో ఉన్నాడు. ఇక్కడ కూడా సెల్ ఫోన్ వినియోగిస్తు తనిఖీల్లో దొరికాడు. జైలులో కొందరు అతడికి సహకరించారన్న ఆరోపణలున్నాయి. జైళ్ల శాఖ డీఐజీ తనిఖీల్లో మన్నయ్య అక్రమాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో గురజాల జైలు నుంచి నెల్లూరు జైలుకు గత శనివారం తరలించారు. ఈ క్రమంలో ఎన్నో నేరాలకు పాల్పడిన మన్నయ్యపై పీడీ యాక్టు నమోదు జిల్లాలో సంచలనం కలిగించింది. జల్లయ్య హత్య కేసుతో పాటు దుర్గి పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు, కారంపూడిలో ఎన్నికల సందర్భంగా సీఐ, టీడీపీ వర్గీయులపై దాడి, టీడీపీ కార్యాలయం ధ్వంసం సంఘటనల్లో మన్నయ్యది ప్రధాన పాత్ర. మన్నయ్యపై 302 సెక్షన్ కింద కారంపూడి స్టేషన్‌లో కేసు నమోదైంది. దుర్గి పోలీసు స్టేషన్‌లో దాదాపు ఎనిమిది, మాచర్ల పట్టణ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. మన్నయ్య లాంటి నేరగాళ్లను అణిచివేస్తామన్నారు.

కోటికి పైగా టీడీపీ సభ్యత్వాలు
లోకేశ్ జన్మదిన కానుక

- టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం
- రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివారావు


రక్తదాన శిబిరాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజా తదితరులు

తుళ్లూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి) కోటికి పైగా టీడీపీ సభ్యత్వాల నమోదు జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేశ్ జన్మదిన కానుకని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం నేలపాడు హైకోర్టు దగ్గర్లో రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని పల్లా తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి ఆలపాటి రాజా, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ సందర్శించారు. ఎన్టీఆర్ విగ్రహా నికి పూలదండలు వేసి నివాళి అర్పించిన అనంతరం లోకేశ్ జన్మదిన కేక్‌ను వారు కత్తిరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంక్షేమం అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ మూడవ సంవత్సరం లోకేశ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రజా సేవే పరమావధిగా పని చేస్తున్న ఏకైకపార్టీ తెలుగుదేశం పార్టీ అని పల్లా పేర్కొన్నారు. లోకేశ్‌కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలని ప్రచారం సాగటంపై ఆయనను అడగగా దానికి అధిష్టానం ఫుల్‌స్టాప్ పెట్టిందన్నారు. ఎవరూ దాని మీద కామెంటు చేయటానికి వీల్లేదన్నారు. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమన్నారు. రమేష్ హాస్పటల్స్ వారి సహకారంతో న్యాయవాదులు పారా కిషోర్, దాసరి రవీంద్ర కృషితో జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, రైతు ఉపాధ్యక్షుడు నూతలపాటి రామారావు, తుళ్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, స్థానిక టీడీపీ నాయకులు కాటా అప్పారావు, జొన్నలగడ్డ కిరణ్ బెల్లంకొండ నరసింహారావు, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల అనిల్, మూల్పూరి శ్రీనివాసరావు, కొమ్మినేని కోటేశ్వరావు, చిలుకూరి వెంకటరెడ్డి, సొహెబ్ జాన్, మాబు సుబాని, తరగోపుల సాంబశివరావు, పాలకాయల గోపాల్రావు, పోతురాజు శ్రీనివాసరావు, కారుమంచి నరేంద్ర, టీడీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రెసిడెంట్ పోసాని వెంకటేశర్లు, అడ్వకేట్ జనరల్ దమ్మాల పాటి శ్రీనివాస్, పీపీ ఎం. లక్ష్మీనారాయణ, సభ్యులు ఎం.మోహన్ రావు, పలువురు హైకోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

రెవెన్యూ, పోలీసు అధికారులకు ఈసీ అవార్డులు

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 2024 ఎన్నికల సందర్భంగా ఉత్తమ విధానాలను అవలంభించిన పలువురు రెవెన్యూ పోలీసు అధికారులకు ఎన్నికల సంఘం అవార్డులు ప్రకటించింది. తాడేపల్లి తహసీల్దార్, ఏఈఆర్‌వో అయిన డీ సీతారామయ్య, మంగళగిరి నియోజకవర్గంలోని బీఎల్‌వోలు ఎం గణేష్, దేవరకొండ మాధవిలతకు ఈసీ అవార్డులకు ఎంపిక చేసింది. ఈ నెల 25వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలో ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. దీని దృష్ట్యా ఆయా అధికారులను కార్యక్రమానికి పంపించాలని చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్‌యాదవ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

వర్సిటీ వీసీల నియామక నిబంధనలు మార్చటం నిరంకుశం

గుంటూరు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులకు పాతరవేయటమేనని అవగాహన సంస్థ ఖండిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో ఆక్షేపించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఊహించటానికి కూడా సాధ్యం కాని మార్పులను కేంద్ర ప్రభుత్వం తలపెట్టిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిల్లో ముఖ్యమైనది వైస్ చాన్సలర్ల నియామక నిబంధనలను పూర్తిగా మార్చటానికి ప్రతిపాదించటం ఒకటన్నారు. ఇప్పటివరకు ఉన్న రాష్ట్ర ప్రభుత్వపాత్రను పూర్తిగా తొలగించటంతో పాటు అన్ని అధికారాలను గవర్నర్లకు అప్పగించాలని పేర్కొనటంతో పాటు వైస్‌చాన్సలర్‌ల ఎంపికకు సంబంధించిన విద్యాపరమైన అర్హతలను సడలించటం జరుగుతుందన్నారు.

నేడు మిర్చి వ్యాపారస్థుల నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ది గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. లాలుపురం వై జంక్షన్ సమీపంలోని వీఆర్‌కే గార్డెన్స్‌లో నేటి ఉదయం 11.30 గంటల నుంచి పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు దాది నరేంద్రబాబు తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడిగా జంగా నర్సిరెడ్డి, కార్యదర్శిగా ముక్కాల విజయభాస్కర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ఏ రవికుమార్, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేస్తారని, ఈ కార్యక్రమానికి వ్యాపారస్థులంతా హాజరు కావాలని ఆయన గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

త్రిఫ్ట్‌కు లిఫ్ట్!

- చేనేత కార్మికుల పొదుపునకు ప్రోత్సాహం
- డిపాజిట్‌కు రెండు రెట్లు అదనపు సాయం
- పథకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ



చేనేత కార్మికులు

సత్తెనపల్లి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పించిన కూటమి ప్రభుత్వం కార్మికులకు ఊతమిచ్చే త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నేతన్నలు తమకు వచ్చే ఆదాయంలో ఎనిమిది శాతాన్ని డిపాజిట్ చేస్తే దానికి 16 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలుపుతుంది. 90 రోజుల్లో ఆ మొత్తం చేనేత కార్మికులకు అందుతుంది. నేతన్నల పొదుపును ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ పథకాన్ని గత ప్రభుత్వం విస్మరించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నేతన్నల సమస్యలను గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టింది. త్రిఫ్ట్ పథకం 2014 నుంచి 2019 వరకు అమలైంది. ప్రతి చేనేత సహకార సంఘంలో ఈ పథకంలో వంద మంది వరకు నమోదయ్యారు. ఆర్థికంగా లబ్ధి పొందారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని నిలిపి వేసింది. చేనేత సొసైటీలకు ఎన్నికలు పూర్తయ్యాక లబ్ధిదారుల ఎంపిక సైతం ప్రారంభం కానుంది. చేనేత సొసైటీల ఎన్నికల నిర్వాహణకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. వివిధ కారణాలతో జాప్యం జరుగుతుంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో 25 సహకార సంఘాల పరిధిలో నాలుగు వేల మంది సభ్యులు ఉన్నారు. ఇప్పుడు 12 సంఘాలే కార్యకలాపాలు సాగిస్తున్నట్టు తెలిసింది. జిల్లాలో రెండు వేల కుటుంబాలు మాత్రమే మగ్గాలపై పని చేస్తున్నట్టు సమాచారం. గత ఐదు సంవత్సరాల్లో పరిణామాలు కూడా చేనేత వృత్తిదారులు తగ్గటానికి ఒక కారణంగా కన్పిస్తుంది. ప్రధానంగా పట్టు, నూలు వంటి ముడి సరుకులపై కేంద్ర ప్రభుత్వం రాయితీ ఎత్తి వేసింది. నూలు, రంగులు, రసాయనాలపై కేంద్ర ప్రభుత్వం 18 శాతం జీఎస్టీని విధించింది. అటు వైసీపీ హయాంలో చేనేత హస్తం అన్న పథకం తప్పించి సహకార సంఘాలకు ఎటువంటి సాయం చేయలేదు. ఆప్కో బకాయిలు కూడా చెల్లించలేదు. గతంలో ప్రభుత్వాలు రాయితీపై బ్యాంక్ రుణాలు ఇచ్చేవి. మగ్గాలు ఇతరత్రా పరికరాలు అందించేవి. చేనేత కార్పొరేషన్ ద్వారా విరివిగా రుణాలు ఇచ్చేవి. కూటమి ప్రభుత్వం కూడా చేనేత సహకార సంఘాలకు జవసత్వాలు నింపాలని భావిస్తుంది. గతంలో మాదిరిగా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. తద్వారా సొసైటీల్లో సభ్యులు క్రియాశీలకమవుతారని అంచనా వేస్తుంది. తరువాత త్రిఫ్ట్ పథకం అమలు చేస్తే లబ్ధిదారులు పెరుగుతారని అభిప్రాయ పడుతుంది.

చేనేత శాల ఏర్పాటుకు నిర్ణయం

మంత్రి నారా లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో చేనేత కార్మికులు అధికం. లోకేశ్ చొరవతో అక్కడ చేనేత శాల ఏర్పాటు చేశారు. అటువంటి చేనేతశాలను పల్నాడు జిల్లాలో కూడా ఏర్పాటు చేస్తారని తెలుస్తుంది. ఇంటి వద్ద మగ్గం ఏర్పాటు చేసుకోలేక పోయిన వారికి చేనేతశాలలో ఉపాధి లభిస్తుంది. చేనేత శాలలో మగ్గాలపై అనుభవం ఉండి సొసైటీల్లో సభ్యత్వం కలిగిన వారందరికీ ఉపాధి కల్పిస్తారు. చేనేత కుటుంబాల్లో టైలరింగ్ చేసే వారికి వస్త్రాల కుట్టుపని అప్పగిస్తారు. అవగాహన లేకపోతే నైపుణ్య కేంద్రం ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తారు.

కెమికల్ వేస్ట్ వ్యాపారం పేరుతో.. రూ.15 కోట్ల డిపాజిట్లు వసూళ్లు

- నిందితుడి అరెస్టు

గుంటూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : తనకున్న దురలవాట్లకు తోడు ఈజీ మనీకి అలవాటు పడి కెమికల్ వేస్ట్ వ్యాపారం అంటూ కోట్లు వసూల్ చేసి మోసం చేసిన యువకుడిని అరండల్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్ నిందితుడు అనిల్ కుమార్‌ను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే...గుంటూరు నగరంలోని రాజీవ్‌గాంధీనగర్ 3వ లైనుకు చెందిన రాజుపాలెం రమేష్‌కి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్న పెదకూరపాడుకు చెందిన పమిడిపల్లి అనిల్‌కుమార్ స్నేహితుడు. అయితే తాను కెమికల్ వేస్ట్ బిజినెస్ చేస్తున్నానని, సదరు వ్యాపారంలో పెట్టుబడులు పెడితే ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని మాయ మాటలు చెప్పినమ్మించాడు. ఈ క్రమంలో రమేష్‌తో పాటు తనకు తెలిసిన వారి వద్ద సుమారు 15 కోట్ల రూపాయలు డిపాజిట్ల రూపంలో వసూలు చేశాడు. లక్ష పెట్టుబడి పెడితే వారికి రెండు నెలల్లోనే లక్షన్నర ఇస్తానంటూ నమ్మించేవాడు. వారికి నమ్మకం కల్పించేందుకు మొదట్లో ఎక్కువ మొత్తంలో వారి ఖాతాకు జమ చేస్తూ ఉండేవాడు. ఆ విధంగా నమ్మకం కలగడంతో వారు కోట్లలో పెట్టుబడులు పెట్టేవారు. ఈ విధంగా వసూలు చేసిన మొత్తాన్ని దారి మళ్ళించాడు. ఇలా సుమారు 32 మంది నుంచి డిపాజిట్ల రూపంలో అనిల్‌కుమార్ రూ. 15 కోట్లు వసూలు చేశాడు. వారికి నమ్మకం కలిగించే క్రమంలో సుమారు రూ. 9 కోట్లు వరకు వెనక్కు వారి ఖాతాకు జమ చేశాడు. కాగా మోసపోయిన బాధితుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు వెస్ట్ డీఎస్పీ అరవింద్ ఆధ్వర్యంలో అరండల్‌పేట సీఐ వీరాస్వామి నిందితుడు అనిల్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడు గతంలో గుంటూరులో ఒక కళాశాలలో చదువుకుని, హైదరాబాద్‌కి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అనంతరం హైదరాబాద్‌లోని సన్ సిటీలో నివసిస్తూ కొంత కాలం కెమికల్ ఫ్యాక్టరీలో ఉద్యోగిగా పని చేశాడు. ఎలాగైనా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా తన స్నేహితుల వద్ద కొంత డబ్బు తీసుకొని శానిటైజర్ల వ్యాపారం చేయగా సదరు వ్యాపారంలో నష్టం వచ్చింది. చెడు వ్యసనాలకి బానిసయ్యాడు. ఆ అప్పులు తీర్చటానికి, అంతేగాకుండా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో రమేష్ వద్ద, అతనికి తెలిసిన వారి వద్ద ఎస్ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ, కెమికల్ రీసైకిలింగ్, కెమికల్ వేస్టేజ్‌లో డబ్బులు పెట్టుబడిగా పెడితే ఎక్కువ లాభాలు ఇస్తాను అని మాయ మాటలు చెప్పాడు. వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని మొదటి విడత ఇచ్చిన డబ్బులకి ఎక్కువ డబ్బులు లాభంగా ఇచ్చి వారికి నమ్మకం కలిగించాడు. ఇప్పటి వరకు సుమారు 32 మంది వద్ద నుంచి ఎక్కువ మొత్తంలో అంటే సుమారు 15 కోట్ల రూపాయల డబ్బులు వసూలు చేశాడు. పలువురిని మోసగించిన కేసులో పమిడిపల్లి అనిల్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇంకా ఈ కేసులో బాధితులు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, అరండల్‌పేట సీఐ వీరాస్వామి, వెనుక నిందితుడు అనిల్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

అక్షరాస్యులుగా చేయాల్సిన బాధ్యత మీదే

అద్దంకిటౌన్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): గ్రామాలల్లో నిరక్షరాస్యులుగా ఉన్న ప్రజలను అక్షరాస్యులుగా చేయాల్సిన బాధ్యత ఉల్లాస్ సభ్యులపై ఉందని వయోజన విద్యా సూపర్‌వైజర్ టీ పోతురాజు సూచించారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యుల్లో మొదటి విడతలో 650 మహిళలను గుర్తించడం జరిగిందని, ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యాయురాలిని గుర్తించినట్లు చెప్పారు. అలా గుర్తించిన వారికి ఈనెల 23వ తేదీ నుంచి అక్షరాలు నేర్పడం, అంకెలు, ఆన్‌లైన్ మోసాలును ఎలా అరికట్టవచ్చు తో పాటు ఆ ర్థిక అక్షరాస్యతపై శిక్షణ ఇచ్చారు. ప్రతి గ్రామంలో సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటలలోపు అక్షరాలు నేర్పే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో 2- బూదాటి సుధాకరరావు, ఏపీవో కోటేశ్వరరావు, సీసీలు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు

- గ్రామాల్లో విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్
- పాఠశాల విద్యా కమిషనర్ వి.విజయరామరాజు

ఒంగోలు విద్య, జనవరి 23(ఆంధ్రజ్యోతి): ఈనెల 26న రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పాఠశాల విద్యా కమిషనర్ వి.విజయరామరాజు ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేయాలన్నారు. ఉదయం పూట విద్యార్థులతో గ్రామాల్లో జాతీయ, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించాలన్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా పాఠశాలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను అన్ని విద్యాసంస్థలకు తెలియజేసి ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ, డీఈవోలను కమిషనర్ ఆదేశించారు.

అమ్మాయిలే కావాలి

(5వ పేజీ తరువాయి)

దత్తత కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లు వివరాలు కూడా అందుబాటులో ఉంచితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కానీ గుంటూరు జిల్లాలో దత్తత అవకాశం ఉన్న పిల్లలు ముగ్గురు మాత్రమే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వివిధ శిశు సంరక్షణ కేంద్రాల్లో, స్వచ్ఛంద సంస్థలు, అనాథ శరణాలయాల్లో అనేక మంది పిల్లలు ఉన్నారు. వీరితో పాటు గార్డియన్ సంరక్షణలో మరికొందరు పిల్లలు ఉన్నారు. వీరందరూ దత్తతకు అర్హులే. కానీ వీరిని గుర్తించి దత్తతకు కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదన్న విమర్శలున్నాయి. ఎక్కడైనా దొరికిన పిల్లల సమాచారం పోలీసులకు ఇస్తే వారిని మాత్రమే దత్తత ఇస్తున్నారు. మిగిలిన వారి గురించి పట్టించుకోవట్లేదని సమాచారం.

సుధీర్ఘంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ..

పిల్లల దత్తత తీసుకునే తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియే సుదీర్ఘంగా సాగుతుంది. పిల్లలు కావాలనుకునే వారు ముందుగా 'సీఏఆర్ ఏ.ఎన్ఐసీ.ఇన్' అనే వెబ్‌సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇద్దరూ కలిసి దిగిన ఫొటో, పాన్ కార్డు, చిరునామా, ఆధార్, పెళ్లి, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, దీర్ఘకాలిక వ్యాధులు లేవని తెలిపే వైద్యుల సర్టిఫికెట్ వంటి పది రకాల పత్రాలను సదరు సైట్‌లో అప్‌లోడ్ చేయాలి. వీటితో పాటు రూ.6 వేలు డీడీ తీయాలి. ఆ తర్వాత ఆయా వివరాలు సరైనవా కాదా, నమోదు చేసిన చిరునామాలోనే ఉంటున్నారా అని ఐసీడీఎస్ పీడీ, మెడికల్ అధికారి, చైల్డ్ అధికారులు, శిశు గృహ పర్యవేక్షకులతో కూడిన రిపోర్టు కమిటీ విచారణ చేపడుతుంది. వారు వివరాలు సరైనవి అని ధృవీకరించిన తర్వాతనే సదరు తల్లిదండ్రుల రిజిస్ట్రేషన్ అందుబాటులోకి వస్తుంది. ఈ రిజిస్ట్రేషన్‌కు మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. రిజిస్ట్రేషన్ నెంబరు ప్రకారం వీరి సంఖ్య వచ్చినపుడు వీరు చెప్పిన పిల్లలు అందుబాటులో ఉంటే అప్పుడు తల్లిదండ్రులకు చట్టప్రకారం దత్తత ఇస్తారు.

- దత్తత తర్వాత పిల్లల పరిస్థితిపై అధికారులు నిత్యం పర్యవేక్షిస్తారు. శారీరక హింసలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే దత్తత ప్రక్రియను రద్దు చేసి, పిల్లలను వెనక్కి తీసుకుని తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తారు.
- 2017కు ముందు ఏఏ జిల్లాలో పిల్లలు దొరికితే ఆ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న తల్లిదండ్రులకు మాత్రమే దత్తత ఇచ్చేవారు. కానీ ఆ తర్వాత ఏ రాష్ట్రం వారైనా పిల్లలను దత్తత తీసుకునే అవకాశాన్ని కేంద్రం కల్పించింది.

సమాచారం ఇవ్వండి..



జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు. పోషణకు భారమైన పిల్లలు సమాచారాన్ని ఐసీడీఎస్ కార్యాలయంలో సమాచారం ఇవ్వండి. దత్తత విషయంలో ఎలా దరఖాస్తు చేసుకోవాలి...ఎంత సమ యం పడుతుంది అనే విషయాలపై చాలామందికి అవగాహన లేదు. అందుకే ప్రక్రియ ఆలస్యమవుతుంది. కొంతమంది ఈ రోజు దరఖాస్తు చేసుకుని రేపే పిల్లలు కావాలంటారు. కాస్త ఆలస్యమవ్వగానే ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకుంటారు. చట్టబద్ధంగా దత్తత సురక్షితం. భవిష్యత్తులో పిల్లలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేస్తాం.

- విజయలక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మేనేజర్, గుంటూరు జిల్లా

ప్రోత్సాహకాలేవి?

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ విద్యార్థులకు జడ్పీ నుంచి అందాల్సిన ప్రోత్సాహకాల గురించి అధికారులు, పాలకవర్గం ఆలోచించడంలేదు.

దాతల సహకారంతో అల్పాహారం

విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేసేందుకు సాధారణ తరగతులే కాకుండా అదనపు సమయాల్లోనూ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే ఉదయం నుంచి సాయంత్రం వరకు అటు సాధారణ తరగతులు, ఇటు ప్రత్యేక తరగతులతో విద్యార్థులు తీవ్రంగా అలసిపోతున్నారు. మధ్యాహ్న భోజనం తర్వాత వారికి ఎటువంటి అల్పాహారం అందదు. ఈ పరిస్థితుల్లో వీరికి అవసరమైన అల్పాహారాన్ని ఏటా జడ్పీ అందిస్తుంది. ప్రభుత్వం రూపొందించిన వంద రోజుల ప్రణాళిక ప్రకారం జనవరి నుంచి ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. ఉదయం 8 నుంచి 9, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. రోజంతా చదువు కోసమే కేటాయిస్తుండటంతో విద్యార్థులు మంచి ఆహారం లేక అలసిపోతున్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో పౌష్టికాహారం తరహాలో వేరుశనగ ఉండలు, చిక్కీలు, పెసలు, బఠానీలు, శనగల వంటివాటిని ఉడకబెట్టి అల్పాహారం కింద అందించేవారు. ఇందుకు గతంలో రోజుకు ఒక్కో విద్యార్థికి రూ.10 నుంచి రూ.15 వరకు వెచ్చించేవారు. ఇదంతా జనవరిలోనే మొదలు కావాలి. అయితే ఫిబ్రవరి సమీపిస్తున్నా ఇంతవరకు జడ్పీ నిధులే కేటాయించలేదు.

రెండు రోజుల్లో అందిస్తాం

విద్యాజ్యోతి మెటీరియల్ ప్రింటింగ్‌లో ఉంది. రెండు రోజుల్లో అందిస్తాం. విద్యార్థులకు అల్పాహారం కూడా త్వరలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. నిధులతో సంబంధం లేకుండా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సకాలంలో అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

- జ్యోతిబసు, జడ్పీ సీఈవో, గుంటూరు

ఇటీవల చీమకుర్తి బాలికల వసతిగృహాన్ని కలెక్టర్ సందర్శించారు. అక్కడ పరిస్థితులను మంత్రి దృష్టికి తీసుకెళ్లి శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని కూల్చివేసి తిరిగి నూతన భవనం, గదుల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి రూ.2కోట్లు మంజూరు చేశారు. అందుకు అవసరమైన అడ్మినిస్ట్రేషన్, టెక్నికల్ అనుమతులు రావాల్సి ఉంది.

గిద్దలూరులో బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు నూతన భవనం కోసం స్థానిక ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి... ప్రభుత్వం నుంచి రూ.5కోట్ల నిధులను మంజూరు చేయించారు. నిధులు మంజూరై 3 నెలలు గడుస్తున్నా భవన నిర్మాణానికి స్థలం దొరకలేదు. యడవల్లి సమీపంలో స్థలం కేటాయిస్తారని తెలిసింది. త్వరితగతిన స్థలం కేటాయిస్తే పనులు మొదలుపెట్టే అవకాశం ఉందని ఐటీడీఏ ఏఈ జయరాజ్ తెలిపారు.

ఎర్రగొండపాలెం సంక్షేమ హాస్టళ్లలో వసతులు సరిగా లేవని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఇటీవల విద్యాశాఖ మంత్రి లోకేశ్, కలెక్టర్‌ల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల నిర్మాణాలు, మరమ్మతులకు కోసం నిధులు మంజూరు చేసింది. స్థానిక ఎస్సీ బాలికల హాస్టల్ మరమ్మతుల కోసం రూ.40లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఆ పనులు త్వరలో చేపట్టనున్నారు.



వసతికి మహర్దశ

- కొత్త భవనాలకు రూ.54.65 కోట్లు మంజూరు
- హాస్టళ్ల మరమ్మతులకు మరో రూ.9.3కోట్లు
- విద్యార్థులకు తీరనున్న కష్టాలు
- త్వరలో ప్రారంభం కానున్న పనులు
- కొన్నిచోట్ల స్థల సమస్యతో ఆలస్యం

జిల్లాలో సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మంచిరోజులు వచ్చాయి. ఇప్పటికే ఉన్న భవనాలకు మరమ్మతులతోపాటు అవసరమైన చోట కొత్త భవనాలను నిర్మించనున్నారు. ఆమేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాలు మొత్తం 81 ఉండగా ఇందులో దాదాపు 8 వేల మంది విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారు. అందులో 42 మాత్రమే ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయి. వీటిలో మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.

ఒంగోలు నగరం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సమస్యలతో సతమతమవుతున్న సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల వెతలు తీరనున్నాయి. జిల్లాలో అన్ని ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో త్వరలో మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం బడుగువర్గాల పిల్లలు ఉండి చదువుకునే వసతిగృహాల బాగోగులను ఏ మాత్రం పట్టించుకోలేదు. కనీస సౌకర్యాల కల్పనకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో ఎక్కడికక్కడే సమస్యలు తిష్టవేశాయి. విద్యార్థులు చదువు కొనసాగించటానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాంఘిక శాఖామాత్యులు స్వామి వసతిగృహాల్లో కనీస సౌకర్యాల కల్పనపై దృష్టిసారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 810 సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో కనీస సౌకర్యాల కల్పనకు మొత్తం రూ.133కోట్లు విడుదల చేశారు. జిల్లాలో ఉన్న 42 ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహాల్లో సౌకర్యాల కల్పనకు మొత్తం రూ.10 కోట్లు విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 81 వసతిగృహాలు ఉండగా వీటిలో 42 మాత్రమే ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయి. ఆ వసతి గృహాల్లో కనీస వసతులు కల్పనకు నిధులు విడుదలయ్యాయి. మేజర్ పనుల నిర్వహణకు రూ.1.94 కోట్లతో, మైనర్ పనులు రూ.7.4 కోట్లతో చేపట్టనున్నారు.

రూ.54.65 కోట్లతో నూతన భవనాలు



జిల్లాలోని పలు వసతిగృహాలకు నూతన భవన నిర్మాణాలకు కూడా నిధులను కేటాయించారు. ఈ నిధులు జిల్లా మినరల్ ఫండ్, కేంద్రప్రభుత్వం నుంచి ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన ద్వారా విడుదల చేశారు. జిల్లా మినరల్ ఫండ్ నుంచి రూ.16.25కోట్లు కేటాయించగా ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన కింద రూ.38.40కోట్లు రాబట్టనున్నారు. వీటితో నూతన భవనాలను నిర్మించనున్నారు. నీడలేక ఇబ్బందులు పడుతున్న సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహ విద్యార్థులకు జీప్లస్ పద్ధతిలో అధునాతన భవనాలను నిర్మించనున్నారు. వీటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తేనున్నారు.



సంతపేటలో బాలికల హాస్టల్‌కు శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, కలెక్టర్, ఎమ్మెల్యే జనార్దన్ (ఫైల్)

నిర్మాణాలు - నిధులు ఇవీ..

- ఒంగోలు సంతపేటలోకి బాలికల వసతిగృహాన్ని రూ.6.15కోట్లతో జీప్లస్3 పద్ధతిలో నిర్మించనున్నారు. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.
- రూ.2కోట్లతో సంతనూతలపాడులోని బాలుర వసతిగృహం, చీమకుర్తిలో ఉన్న బాలికల హాస్టల్‌లో అదనపు వసతి గదుల నిర్మాణానికి మరో రూ.2కోట్లు మంజూరయ్యాయి.
- ఒంగోలులో కళాశాల వసతిగృహాల విద్యార్థులకు జీప్లస్3 పద్ధతిలో రూ.5.50 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించనున్నారు.
- వీటితోపాటు వెలుగు టీటీడీసీ భవనాలకు సమీపంలో ఉన్న పరివర్తన భవన్‌కు రూ.60లక్షలతో మరమ్మతు పనులను చేపట్టనున్నారు. ఈ నిర్మాణాలను జిల్లా మినరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్నారు.
- ప్రధాన మంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన కింద ఒంగోలులోని బాలుర హాస్టల్‌కు జీప్లస్ 3 పద్ధతిలో రూ.6కోట్లతో, కళాశాల బాలుర వసతిగృహాన్ని రూ.9కోట్లతో, బాలుర వసతిగృహం-2ను రూ.9కోట్లతో నిర్మించనున్నారు.
- వీటితోపాటు వైపాలెంలో బాలుర వసతిగృహాన్ని రూ.3కోట్లు, బాలికల వసతిగృహాన్ని రూ.6కోట్లు, గిద్దలూరులో బాలుర వసతిగృహం రూ.3కోట్లు, బాలికల వసతిగృహం మరో రూ.3 కోట్లతో నిర్మించనున్నారు.
- సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలతోపాటు జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాల నిర్మాణాలు, మరమ్మతులకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

చీరాలటౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రం క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగళంతో ప్రజల్లో చైతన్యం నింపారని, రాష్ట్ర భవిష్యత్ సుభిక్షంగా ఉండాలంటే ప్రజలకు అండగా లోకేష్ ఉండాలని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు. ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు గురువారం చీరాల నియోజకవర్గంలో ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ ముందుగా చీరాల ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. గడియార స్తంభం కూడలిలో టీడీపీ కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. జాండ్రపేట హైస్కూల్‌లో విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట నీలకంఠాపురం వద్ద ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. వేటపాలెం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నారా లోకేష్ సేవలను కొనియాడారు. ఆయన వెంట హ్యాండ్‌లూమ్స్ కార్పొరేషన్ చైర్మన్ సజ్జా హేమలత, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అద్దంకి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం టీడీపీ నేతలు నిర్వహించారు. అద్దంకిలోని పోతురాజుగండి వద్ద టీడీపీ కార్యాలయంలో అద్దంకి పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు య ర్రాకుల రామాంజనేయులు, కోటిలింగాచారి, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మణికేశ్వరంలో గ్రామ తెలుగుదేశం ఆధ్వర్యంలో 18 మంది పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మీరావలి పాల్గొన్నారు. పట్టణంలోని కాకానిపాలెం తెలుగు మహిళల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

అద్దంకిటౌన్ : తెలుగునాగు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షురాలు గడ్డం అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ అనితాజ్యోతి చేతులమీదుగా రోగులకు పండ్లు,



వృద్ధులకు వస్త్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్

బెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు, టీడీపీ సభ్యులు పి.అనంత నారాయణ, పి. సుబ్బాయమ్మ, కె.నాగమణి, పి.అంజమ్మ, టీడీపీ 151బూత్ ఇన్‌చార్జి మురకొండ శ్రీధర్, గొట్టిముక్కల హరిష్, వరుణ్‌కుమార్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : మంత్రి లోకేష్ జన్మదిన వేడుకను గురువారం మండలంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. బొమ్మల సెంటర్‌లో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బుల్లా మేస్త్రీ, హైటెక్ సుభానీ, చందనాల, చెరుకూరి చింపయ్య(శ్రీధర్), కొండ్రగంటి శివనాగేశ్వరావు, గడ్డిపాటి శ్రీనివాసరావు, మల్లాది సురేష్ షేక్ గౌస్, అల్లం శ్రీను, చంద్ర, పఠాన్ బాజీ పాల్గొన్నారు.

చినగంజాం : టీడీపీ కార్యాలయంలో మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల కార్యాలయ ఆవరణలో మండల పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కలాం అజాద్ అధ్యక్షతన జరిగిన సభలో మండల అధ్యక్షుడు పొద



ఏలూరి క్యాంప్ ఆఫీస్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

వీరయ్య కేకు కట్ చేసి నాయకులకు పంచి పెట్టారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెరుకూరి రాఘవయ్య, టీ.జయరావు, మోటుమర్రి రామసుబ్బారావు, నరహరి శ్రీనివాసరావు, బెల్లంకొండ రమేష్‌బాబు, బీవీ.రమణారెడ్డి, పి.మోహనరావు, పర్వతరెడ్డి పార్థసారిధి, జి.నరసింహారావు, షేక్.జిలాని, ఎం.పద్మావతి, గంటా నరసింహారావు, షేక్.హుస్సేన్‌బాషా, రేవు నాంచార్లు, వాటుపల్లి ఏడుకొండలు, చినగంజాం, నీలాయపాలెం గ్రామ సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

మార్టూరు : మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలను గురువారం మండలంలోని ఇసుకదర్శి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, మిన్నెకంటి రవికుమార్, పొదవీరయ్య, పెంట్యాల శ్రీను,గుంటి వెంకటేశ్వర్లు, అనిల్ పాల్గొన్నారు. అదేవిధంగా మార్టూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, ఇంటూరి ఆంజనేయులు, కమ్మశివ నాగేశ్వరరావు, గొట్టిపాటి వెంకట్రావు, కన్నెగంటి శ్రీనివాసరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, రామకృష్ణ, ముప్పా సాంబయ్య, జంపని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మణికేశ్వరంలో పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు



పర్చూరులో కేక్ కట్‌చేసి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తమ్ముళ్లు



దుప్పట్లను పంపిణీ చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు వీరయ్య

క్లస్టర్ రిసోర్స్‌సెంటర్లకు రూ.1.50 కోట్లు విడుదల

ఒంగోలు విద్య, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్తగా ఏర్పాటైన క్లస్టర్ రిసోర్స్ సెంటర్ (సీఆర్‌సీ) స్కూలు కాంప్లెక్స్‌లకు 2024-25కి సీఎస్‌సీ గ్రాంటు విడుదల చేస్తూ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో గతంలో 241 స్కూలు కాంప్లెక్స్‌లు ఉండగా వాటిని తాజాగా 150కి కుదించారు. సమగ్రశిక్ష ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు 2024-25 (పీఏబీ) ఆమోదం మేరకు సీఆర్‌సీ గ్రాంటును విడుదల చేశారు. కొత్తగా ఏర్పాటైన సీఆర్పీ స్కూలు కాంప్లెక్స్‌లు ఒక్కొక్క దానికి రూ.లక్ష చొప్పున జిల్లాలోని 150 సీఆర్పీ స్కూలు కాంప్లెక్స్‌లకు రూ.1.50 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులు ఎలా వినియోగించుకోవాలో మార్గదర్శకాలు కూడా జారీచేశారు. ఒక్కొక్క సీఆర్పీ స్కూలు కాంప్లెక్స్‌కు ఇచ్చిన రూ.లక్షలో మెయింటినెన్స్‌కు రూ.30వేలు, కంటింజెన్సీకి రూ.35వేలు, టీఎల్ఎంకు రూ. 25వేలు, రవాణా భత్యాలకు రూ.10వేలు వ్యయం చేసేందుకు అనుమతించారు.

ఒంగోలు-దొనకొండ రైల్వే లైన్‌పై కదలిక

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా జిల్లా ప్రజానీకం ఎదురుచూస్తున్న ఒంగోలు-దొనకొండ నూతన రైల్వేలైన్ పొదిలి మీదుగా ఏర్పాటు చేసేందుకు డిటైల్ ప్రాజెక్టు రిపోర్టును రూపొందిస్తున్నట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఈ మేరకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి లిఖితపూర్వకంగా తెలిపారు. రైల్వేలైన్ ఏర్పాటు కోసం ఇటీవల కేంద్రమంత్రిని ఎంపీ కలిసి ఆవశ్యకతను వివరించారు. ఆ ప్రాంతంలో రైల్వేలైన్ ఏర్పాటు చేయడంతో కలిగే ప్రయోజనాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైన్ పొదిలి మీదుగా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఒంగోలు-పొదిలి రైల్వేలైన్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మాగుంట కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన కేంద్రమంత్రి ఆ రైల్వేలైన్ ప్రాజెక్టు డిటైల్ ప్రాజెక్టు నివేదికను రూపొందిస్తున్నట్లు లేఖను పంపారు.

పోస్టల్ బీమాను సద్వినియోగించుకోండి

మార్కాపురం డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు

దొనకొండ, జనవరి 23(ఆంధ్రజ్యోతి): తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందే పోస్టల్ బీమా పాలసీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చాలని మార్కాపురం డివిజనల్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. దొనకొండకు చెందిన ఖాసిం అనే ప్రభుత్వ ఉద్యోగి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఆయన రూ.399 చెల్లించి పోస్టల్ బీమా చేయించుకోవటంతో ప్రమాద బీమా క్రింద మంజూరైన రూ.10లక్షల చెక్కును మృతుడి కుమారుడికి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ గ్రామాల్లో నివసించే వారిలో కుటుంబ పెద్ద ఆకస్మాత్తుగా చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా పోస్టల్ బీమా పాలసీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తహసీల్దార్ బి. రమాదేవి , ఎంపీడీవో శ్రీదేవి, కంభం పోస్టల్ శాఖ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ అలీ, ఐపీపీబీ మేనేజర్ సాయిరామ్, స్థానిక పోస్టు మాస్టర్ హర్షద్‌ఖాన్, మండలంలోని పలు గ్రామాలకు చెందిన పోస్టల్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆ రోడ్లకు మోక్షం ఎప్పుడో?


తారు రోడ్డు ఆనవాళ్లు కూడా లేని సాధునగర్ - గోవాడ రోడ్డు


సాధునగర్ - గోవాడ రోడ్డులో ఉన్న పెద్ద పెద్ద గోతులు


తారు ఆనవాళ్లు లేకుండా గోతులుగా ఉన్న వీకొప్పెరపాడు - చినజమ్మల మడక రోడ్డు


శాంతినగర్ - ప్మైలవరం రోడ్డులో గోతులు

- రెండు దశాబ్దాల క్రితం నిర్మాణం
- కనీస మరమ్మతులు లేక 10 గ్రామాల ప్రజలు అవస్థలు
- గొట్టిపాటి మార్టూరు ఎమ్మెల్యేగా ఉన్నకాలంలో నిర్మాణం
- ఆ తర్వాత అతీగతీ లేదు
- మంత్రిపైనే ప్రజల ఆశలు

అద్దంకి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రెండు దశాబ్దాల కిందట ఆ రోడ్లను నిర్మించారు. మరలా కనీస మరమ్మతులు కూడా చేపట్టలేదు. శాఖల బదిలీతో అసలుకే మోసం ఏర్పడింది. అద్దంకి, బల్లికురవ మండలాలలోని మూడు గ్రామీణ రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో రాకపోకలకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గొట్టిపాటి రవికుమార్ మార్టూరు ఎమ్మెల్యేగా ఉన్న తొలినాళ్లలో అప్పట్లో మార్టూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అద్దంకి మండలంలోని వెంపరాల, ఉప్పలపాడు, ప్మైలవరం, ఏలేశ్వరవారిపాలెం, బల్లికురవ మండలం చినజమ్మలమడక, వెలమవారిపాలెం, కొత్తూరు గ్రామాలకు మెరుగైన రవాణా వసతి కల్పించేందుకు సుమారు 20 కి.మీ మేర పంచాయతీరాజ్ శాఖ (పీఐయూ) ద్వారా రెండు దశాబ్దాల కిందట తారు రోడ్డు నిర్మాణం జరిగింది. ప్మైలవరానికి చెందిన ఓ ఇంజనీరింగ్ అధికారి ఉన్నతస్థాయిలో ఉండడంతో అప్పట్లో రోడ్డు నిర్మాణానికి వేగవంతంగా నిధులు మంజూరు అయ్యాయి. అదే సమయంలో అద్దంకి మండలంలోని (అప్పటి ఎన్ఆర్టీ రోడ్డు ప్రస్తుతం నామ్ రోడ్డు) సాధునగర్ నుంచి గోవాడ వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర కూడా తారు రోడ్డు నిర్మాణం జరిగింది. అయితే పంచాయతీరాజ్ శాఖలో రోడ్ల నిర్మాణం చేయడమే కాని మరమ్మతులకు నిధులు కేటాయింపు ఉండకపోవడంతో అనంతరం మరమ్మతుల ఊసే లేకుండా పోయింది. దీంతో కనీస మరమ్మతులు కూడా లేకపోవడంతో పలు సందర్భాలలో ఆయా గ్రామాల ప్రజలే తాత్కాలిక మరమ్మతులు చేసుకొని ప్రయాణాలు సాగించినా మరలా కొద్ది రోజులకే యథాస్థితికి చేరుకుంటున్నాయి. పంచాయతీరాజ్‌శాఖలో నిధుల లేమితో మధ్యలో ఆర్అండ్‌బీ పరిధిలోకి మార్పు ప్రతిపాదనలు జరిగినా ఆ శాఖలో కూడా అప్పట్లో నిధులు లేకపోవడంతో పంచాయతీరాజ్ పరిధిలోనే కొనసాగిస్తున్నారు. చాలాచోట్ల కనీసం తారు రోడ్డు ఆనవాళ్లు కూడా లేకుండా పూర్తి శిథిలావస్థకు చేరాయి. దీంతో ఆయా గ్రామాలకు గొట్టిపాటి రవికుమార్ పర్యటనలకు వెళ్లిన ప్రతిసారీ ప్రజలు ఆ రోడ్ల గురించే ప్రస్తావిస్తున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికలకు ముందు కూడా ఆయా గ్రామాల ప్రజలకు హామీ కూడా ఇచ్చారు. ఇటీవల గోవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి కూడా రోడ్ల దుస్థితిని ఆయా గ్రామాల ప్రజలు తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఆయా రోడ్ల పునఃనిర్మాణానికి మంత్రి రవికుమార్ ప్ర[illegible] సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోయారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు జరిగి మరమ్మతులు జరుగుతున్నా పంచాయతీరాజ్ పరిధిలో ఉండడంతో ఆ మూడు రోడ్లకు మోక్షం కలగలేదు. ఈ నేపథ్యంలో త్వరలో నాబార్డు లేదా ఇతర నిధుల నుంచి ఆయా రోడ్లకు నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

మంత్రి రవికుమార్ ఆదేశాలతో ప్రతిపాదనలు

శాంతినగర్ - ప్మైలవరం, వి.కొప్పెరపాడు - చినజమ్మలమడక, నామ్ రోడ్డు - గోవాడ రోడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పునఃనిర్మాణం కోసం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. నిధులు మంజూరైన వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

- రమేష్‌బాబు, డీఈఈ, పీఆర్ఐ, సంతమాగులూరు


రైతులకు సూచనలిస్తున్న ఏవో సుబ్బారెడ్డి

శనగలో తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టండి

పంగులూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : సాగులో ఉన్న శనగ పైరుకు విల్ట్‌తో పాటు వేరుకుళ్లు తెగులు ఆశించిందని, దాని నివారణకు తగిన సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని కొండమంజులూరు, కోటపాడు గ్రామాలలో గురువారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగులో ఉన్న వరి, శనగ పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో నేతలు గడ్డం నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది శైలేష్, అక్షరరాణి, రైతులు పాల్గొన్నారు.

బాలికలు ధైర్యంగా హక్కులు సాధించాలి


విద్యార్థినులకు బహుమతులను అందజేస్తున్న సీడీపీవో సుధ

బల్లికురవ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : బాలికలు తమ హక్కులను ధైర్యంగా సాధించాలని ఐసీడీఎస్ సీడీపీవో సుధ అన్నారు. గురువారం బల్లికురవ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంతా విద్యార్థినులకు పలు పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. బాలికలకు సమస్యలుంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సుధ సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలతో జ్ఞాపకశక్తి మెరుగు


బహుమతులు అందుకున్న విద్యార్థినులతో ప్రతినిధులు

చీరాలటౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : విద్యాభ్యాస పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులకు జ్ఞాపకశక్తితో పాటు జనరల్ నాలెడ్జి పెరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. గురువారం బత్తుల సర్వీస్ ట్రస్టు ఆధ్వర్యంలో పెన్షనర్స్ కార్యాలయంలో వేమన పద్య కంఠస్త పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు వలివేటి మురళీకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ వేమన గొప్ప సంఘ సంస్కర్త అని చెప్పారు. వేమన పద్యాలను సీపీ బ్రౌన్ వెలుగులోకి తెచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

హోం ట్రయాంగిల్ యాప్‌తో ఉపాధి అవకాశాలు

అద్దంకి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి అవకాశాలను మరింత పెంచేందుకు హోమ్ ట్రయాంగిల్ యాప్ దోహదపడుతుందని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సర్వీస్ ప్రోవడైర్లకు గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం చేతివృత్తి పని చేసే వారి ఆదాయాన్ని మరింత పెంచేందుకు హోమ్ ట్రయాంగిల్ యాప్‌తో సర్వీస్ ప్రొవైడర్లను అనుసంధానం చేస్తుందన్నారు. పట్టణంలో వివిధ చేతివృత్తి పనిచేసే 70 మంది సర్వీస్ ప్రొవైడర్‌లు పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మిషన్, వాటర్‌ప్యూరిఫైర్, గ్రీజర్‌రిపేర్, వడ్రంగి, ప్లంబింగ్, విద్యుత్, బ్యూటీషియన్ తదితర సేవలను హోమ్ ట్రయాంగల్ ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. దీని ద్వారా వినియోగదారులకు త్వరితగతిన సేవలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి, మెప్మా సీవో శ్రీలత పాల్గొన్నారు.


సర్వీస్ ప్రొవైడర్ల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రవీంద్ర

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం(చీరాలటౌన్), జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : చీరాల నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో గురువారం ఘనంగా స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా కార్యక్రమాల్లో ముందుగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేటపాలెం మండల పరిధిలోని పందిళ్లపల్లి జడ్పీ పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేడబలిమి శేఖరరావు, ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, బుద్ధి మోహన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో జనరథం కూడలి సెంటర్‌లో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బండారుపల్లి హేమంత్‌కుమార్, చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్రమూర్తి, మణిబాబు, కనపర్తి రామారావు, చంద్రమౌళి, సుబ్బరామయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్ పాల్గొన్నారు. ఈపురుపాలెం నేతాజీ యువజన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహిళ మండలిలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, వెంకటరావు, లలిత, సీయోను, విజయ్, సంధ్యారాణి, శిరీష, జ్యోతి, ధనమ్మ, సుకీర్తన, గీత పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : పోరాడితేనే స్వాతంత్ర్య వస్తుందని నమ్మి చివరి వరకు తను నమ్మిన సిద్ధాంతాన్ని అనుసరించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని రిటైర్డ్ ఆర్‌జేడీ డాక్టర్ యు. దేవపాలన అన్నారు. గురువారం బోసు జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో కొత్తపేటలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, కార్యదర్శి మురళీసుధాకరరావు, ట్రెజరర్ శ్రీనివాసరావు, ఏజీ మహమ్మద్ రఫీ, శ్రీనివాసరావు, అంజాద్‌బాషా పాల్గొన్నారు.

బల్లికురవ : మండలంలోని చెన్నుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం నేతాజీ బోసు జయంతిని మార్టురు రోటరీ క్లబ్ వారు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు కోటేశ్వరరావు, సాంబయ్య, ఉపాధ్యాయులు శేషగిరి, కృష్ణయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ 128 జయంతి ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో నేతాజీసుభాష్‌చంద్రబోస్ విగ్రహం మరియు నాగులచెరువుకట్ట వద్ద సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్సీసి ఆఫీసర్ ఎ.శ్రీమన్నారాయణ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి.ఆదినారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎన్‌సీసీ క్యాడెట్లు


బోసు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రోటరీ సభ్యులు

రేపు ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జాబ్ ఫెయిర్

మార్టూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం 8 గంటలకు గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ ఫెయిర్‌ను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన సారథ్యంలో గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్, హెచ్‌ఆర్‌కో కంపెనీలు సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ జాబ్ ఫెయిర్‌లో 10వతరగతి నుంచి పీజీ వరకు విద్యార్హత కలిగిన వారికి ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. మొత్తం 8 ప్రముఖ కంపెనీలు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తారు. అందులో గ్రీన్‌స్పార్క్ ఫౌండేషన్ టీం రిజిస్ట్రేషన్ చేసిన అభ్యర్థులతోపాటు, ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అయిన ప్రతి ఒక్కరికీ వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

రసాయన రహిత ఆహార ఉత్పత్తులకు ప్రాముఖ్యం

అద్దంకిటౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : రసాయన రహిత ఆహార ఉత్పత్తులకు ప్రాముఖ్యత రాబోతుందని, రైతులందరూ ఆ దిశగా పంటను పండించాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో సాగు చేసిన పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు తమ సాగు చేసిన పంటలకు ఆయా గ్రామంలో రసాయన పురుగు మందుల వాడకుండా 10 ఎకరాలలో శనగను పండిసున్నట్లు తెలిపారు. పంట పూత దశలో ఉన్నందున వేప నూనె పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, రైతులు అడుసుమల్లి శ్రీనివాసరావు, గుర్రం పేరయ్య పాల్గొన్నారు.

శరవేగంగా ఆలేరు వాగు భూ సేకరణ ప్రక్రియ

ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ప్రక్రియ వేగవంతం

నాయుడువారిపాలెం(కారంచేడు) జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : ఆలేరు వాగు భూ సేకరణ ప్రక్రియ శరవేగంగా సాగుతోంది. దశాబ్ద కాలంగా పరిష్కారానికి నోచుకోని ఆలేరు వాగు (లెఫ్ట్ ఆర్మ్) కాలువ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవ చూపారు. ఆ ప్రక్రియను పూర్తి చేసే విధంగా స్థానిక నేతలను సన్నద్ధం చేశారు. దీంతో ఆలేరు వాగు భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతుల జాబితాను సిద్ధం చేసుకొని నష్టపరిహారం అందించే విధంగా భూ సేకరణ పార్మలా కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నేతృత్వంలో రైతుల సమస్య పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు.


రైతులకు సంబంధించిన భూముల పత్రాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు


పశు పోషకులకు మందులను పంపిణీ చేస్తున్న అధికారులు

పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

జిల్లా పశు వైద్యాధికారి వేణుగోపాల్

నాగులపాలెం(పర్చూరు), జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పశు వైద్యశాఖ అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని నాగులపాలెంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వైద్య శిబిరాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికారి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీహెచ్‌వో మాట్లాడుతూ పశువులకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు, పశుపోషకులను పోత్సహించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.షానిలా ఏడీ మాధవి, సీహెచ్ చంద్రశేఖర్, వైద్యులు అరుణ, భాగ్యరాజ్, సిబ్బంది, పోషకులు పాల్గొన్నారు.

పంగులూరు : పశు పోషణలో రైతులు మెళకువలను పాటించాలని పశు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. మండలంలోని కల్లంవారిపాలెం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని టీడీపీ గ్రామ నేత గుడిపాటి సుబ్బారెడ్డి ప్రారంభించారు. గొర్రెలు, దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించి ఎద ఇంజక్షన్లు చేశారు. కొండమూరు గ్రామంలో డాక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎద సమయంలో గేదెలకు ఇంజక్షన్లు చేయించడం ద్వారా సూడిమోసిన గేదెలకు పడ్డ దూడలు పుట్టే అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని డాక్టర్ సైదయ్య సూచించారు. కార్యక్రమంలో ఏహెచ్‌ఏలు శ్రీనివాసులు, అర్షియా, శివనాయక్, మహాలక్ష్మి, అంకయ్య, రమేష్, ఏలియా పాల్గొన్నారు.

బల్లికురవ : పశువులకు గ్రామాలలోనే మెరుగైన వైద్యాన్ని అందిస్తామని పశు వైద్యాధికారులు మహేశ్వరరావు, పావనీకుమారిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొమ్మినేనివారిపాలెం, వైదన గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు ప్రభుత్వం విడుదలచేసిన ఆరోగ్య శిబిరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైద్యులు పశువులకు, గొర్రెల కోసం మందులను అందజేశారు.

సీసీ రోడ్డు వివాదంలో ఏడుగురిపై బైండోవర్

బల్లికురవ, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంబడిపూడి గ్రామంలో సిమెంట్ రోడ్డు విషయమై రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదంపై బైండోవర్ కేసు నమోదు చేశారు. గురువారం తహసీల్దార్ రవినాయక్ వద్ద ఏడుగురిని బైండోవర్ చేశారు. అంబడిపూడి గ్రామానికి చెందిన పల్లపు రామకృష్ణ, మన్నెం శ్రీనివాసరావు మధ్య సీసీ రోడ్డు వద్ద వివాదం జరుగుతంది. ఇరువురు పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. వివాదం పెద్దది కాకుండా రెండు కుటుంబాలకు చెందిన వారిని తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేశారు.

పెంచిన ధరలను విడుదల చేయాలి



నిరసన తెలుపుతున్న హమాలీలు

చీరాలటౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : కూలి ధరలు చాలక అవస్థలు పడుతున్నామని హమాలీ వర్కర్లు అన్నారు. ప్రభుత్వం ధరలను పెంచడం ఆనందదాయకమని, అయితే వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గురువారం ఎంఎల్‌సీ పాయింట్ వద్ద నిరసన చేపట్టారు. 2024లో నిలిచిన కార్మికులకు అందాల్సిన వేతనాలతో పాటు పెంచిన ధరలను కూడా విడుదల చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బాధ్యులు బాసి సైదయ్య, వెంకటరమణ, శ్రీను, రమణ, అప్పన్న పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

చినగంజాం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశపు హాల్‌లో ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అద్దంకి శ్రీనివాసమూర్తి తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కోమట్ల అంకమ్మరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పీటీసీ, మండల పరిధిలోని ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

జనసేన పార్టీ నాయకుల హర్షం


కేకు కట్ చేస్తున్న కూటమి నాయకులు

చినగంజాం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీకి గాజు గ్లాసు గుర్తు కేటాయించడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం రాజకీయ పార్టీల జాబితాలో శాశ్వత గుర్తుగా జనసేన పార్టీకి గాజు గ్లాసును కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా గురువారం స్థానిక రైల్వే గేటు సెంటర్‌లోని జనసేన పార్టీ మండల కార్యాలయంలో కేకు కట్ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు సందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేకు కట్ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తుమ్మలపెంట సతీష్, నరహరి శ్రీనివాసరావు, చెరుకూరి రాఘవయ్య, పి.పార్థసారిధి, సందు శ్రీనివాసరావు, డి.ఏసునారాయణ, హరి, టి.ఆదినారాయణ, ఎన్.గోపీనాథ్, సీహెచ్.లక్ష్మణ్ పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాను వినియోగించుకోవాలి

చీరాలటౌన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) :చీరాల మండలం ఈపూరుపాలెం ఎస్‌కెబీఎస్ఎం ఐటీఐ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రణయ్ తెలిపారు. ఉపాధి, సీడాప్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాలో 100 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. ప్రముఖ కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లమో, పీజీ కోర్సులను పూర్తిచేసిన నిరుద్యోగులు 8008986256, 9988853335 నంబర్‌లను సంప్రదించాలని ఆయన కోరారు.